

మనం అనంతపురం

బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు : 16

ప్రతి ఒక్కరికీ
సంక్షేమ పథకాలు అందించడమే

తెదేపా లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పరిటాల

మంత్రి పరిటాల సునీత

- సీసీ రోడ్డు, అంగన్‌వాడీ భవనం ప్రారంభించిన మంత్రి
- సామూహిక సీమంతాలు
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పరిటాల సునీత

రామగిరి, జనవరి 2 మనంన్యూస్ : ప్రజలతో అనునిత్యం మమేకమై ప్రభుత్వం చేపట్టే అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని గంతిమర్రి, పెనుబోలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెనుబోలు గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును, రూ.7లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం గంతిమర్రిలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాలలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజల నుంచి మంత్రి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 13 జిల్లాల్లో తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. తెదేపా ప్రభుత్వం పేద ప్రజల పట్ల ప్రత్యేక దృష్టిసారించి అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేస్తామన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, డీఆర్‌డీఏ పీడీ రామారావు, తెదేపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే

టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

- సమస్యల పరిష్కారానికై జన్మభూమి - మా ఊరు
- ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమము ఫలాలు అందేలా కృషి చేస్తాం -మంత్రి కాలవ



ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి కాలవ

రాయదుర్గం, జనవరి 02, మనంప్రతినిధి : డి. హీరేహాల్ మండలంలోని ఓబుళాపురం గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరైయ్యారు. మొదటగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి అధికారులు, ప్రజలచే జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. సాధికార మిత్రులు ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను సర్పంచ్ సభలో వివరించారు. మంత్రి కాలవ మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జెడ్పీ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ.. ప్రతిజ్ఞ చేసిన విధంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించాలన్నారు. పింఛన్లు, రైతు రుణమాఫీ, ఎన్టీఆర్ ఇళ్ళు, ఇలా అనేక సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

కణేకల్లులో...

ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే జన్మభూమి- మా ఊరు కార్యక్రమం

మిగతా 2లో...

ఆ రెండు పల్లెలను

ఆదర్శంగా మారుస్తాం

- చీఫ్ విప్ పల్లె
- 11న ముఖ్యమంత్రిచే బుక్కపట్నం చెరువులో తెప్పోత్సవం
- ఎకలాజికల్ టూరిజంగా అభివృద్ధి
- కలెక్టర్ వీరపాండియన్



సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

2లో

ఆ రెండు పల్లెలను ఆదర్శంగా మారుస్తాం

పుట్టపర్తి(డిసెంబర్2)మనం న్యూస్ : మండలంలో మారూమూల గ్రామాలు అయిన అమగుండపాళ్యం, రాగప్ప గారి పల్లి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతానని ఈ రెండు గ్రామాలకు అన్ని రకాలు మౌళి క సదుపాయాలు కల్పిస్తానని ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘు నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. 5వ విడుత జన్మ భూమి, మా ఊరు కార్యక్రమంలో బాగం గా మొదటిరోజు పుట్టపర్తి మండలంలోని అటవీప్రాంతమైన అమగొండపాళ్యంలో జరిగిన గ్రామసభలో పలె మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల్లోని అర్హులైన వారికి పింఛన్లు, గృహాలు మంజూరు చేస్తాన ని, ఈ గ్రామాలను సర్వతాముఖంగా అభివృద్ధిచేసి గ్రామాల రూపురేఖలు మారుస్తానని ఆయన పేర్కొన్నారు. అంతకుమునుపు గ్రామసరిహద్దులో రూ.4.20కోట్లతో నిర్మితమైన రహదా రిని చీఫ్‌విప్, కలెక్టర్లు ప్రారంభిం చారు. దాదాపు 8 కిలోమీటర్ల రహ దారి నిర్మాణానికి అటవీశాఖాధి కారులు తమ పరిదిలోని భూమిని కేటాయించి అభివృద్ధి సహకరించడం గొప్పదన్నారు. గ్రామంలోని అన్ని రకాల అభివృద్ధికి రూ.20కోట్లు ఖర్చు చేశామని ఈ రెండు గ్రామాలలో వందశాతం మరుగుదొడ్లు నిర్మితం కావాలన్నారు గ్రామంలోని తాగు నీటినిలో ఫ్లోరైడ్‌శాతం అధికంగా వుందని పేర్కొనగా ఈ గ్రామంలో ఫ్లోరైడ రహిత నీటి పల్లాంట్‌ను ఏర్పాటు చేస్తానన్నారు., అమగుండ పాళ్యం నుండి అటవీ ప్రాంతాల గుండా బొంతలపల్లికి రహదారి నిర్మాణానికి సంబంధించి అధికారులు పరిశీలన జరుపాలన్నారు. ముఖ్య మంత్రి చొరవతో అనంతపురంలో జిల్లాలోనే అదిపెద్దదైన బుక్కపట్నం చెరువును హంద్రినీవా నీటితో నింపి 11వ తేదీన ముఖ్యమంత్రిచే చెరువు లో తెప్పోత్సవం నిర్వహిస్తామన్నారు. అనంతరం కలెక్టర్ వీరపాండియన్ మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టుతిరుగకుండా అధికా రులు గ్రామాలకు వెళ్లే ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారాలకు జన్మభూమి వేదిక అవుతోందన్నారు. జిల్లాలోని 1003 పంచాయతీలు 373 మున్సిపల్ వార్డులలో జన్మభూమి గ్రామసభళు జరుగుతాయన్నారు. అమగుండపాళ్యం గ్రామస్థులు దశా బ్దాలుగా కోరుతున్న రహదారి నిర్మాణాన్ని పూర్తిచేసి ఇక్కడికి వచ్చా మని, గ్రామంలో తాగునీరు, కాలువ నిర్మాణం విద్యుత్ సరఫరా లాంటి విషయాలపై గ్రామ ప్రజలకు అనుకూ లంగా నిర్ణయాలు తీసు కుంటామ న్నారు. వ్యక్తిగత మరుగు దొడ్లు అందరికి అవసరమని, ఈ గ్రామానికి 29 మరుగు దొడ్లు కావాలని, గ్రామస్థులు కోరారన్నా రు. నారసం పల్లి తాండా వాసులకు సాగులో వున్న అటవీ భూములు పట్టాలను 6ఎఫ్ఆర్ స్కీమ్ కింద మంజూరు చేస్తామ న్నారు. పూర్తిగా అటవీప్రాంతంలో వున్న ఈ గ్రామాన్ని ఎకలాజికల్ టూరిజం కింద అభివృద్ధి చేయడానికి అవకాశం వుందని ఈవిషయంపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామ న్నారు. బ్రిటీష్ పాలన కాలంలో అటవీప్రాంతాల్లో నిర్మితమైన బంగ్లాను పునర్‌నిర్మించాలని, గ్రామస్థులు కోరగా తగిన నిర్ణయం తీసుకుంటా నన్నారు. అంతకు మును ుపు అంగన్ వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భవతులకు సీమం తాలు నిర్వహించారు. రహ దారి నిర్మాణంలో బాగా పనిచేసిన అధికా రులను గుత్తెదారున్ని కలెక్టర్ చీఫ్ విప్‌లు సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఆర్‌డిఓ రామ్మూహన్, జిల్లా అటవీశాఖాధకారి చంద్రశేఖర్, ప్రత్యే కాధికారి భరత్, హౌసింగ్ ఇఇ చంద్రమౌళిరెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ, ఇఇ, డిఇలతోపాటు తహశీల్దార్ సత్య నారాయణ, ఎంపిడిఓ సుబహ హాన్, సర్పంచ్ రంగమ్మ, వైస్ ఎంపిపి బొమ్మయ్య, ఎంఇఓ వె ంకటేష్ నాయక్, టిడిపి రూరల్ కన్వీనర్ విజయ్‌కుమార్, దేశం నాయకులు ఆదినారాయణరెడ్డి, శ్రీరామిరెడ్డి, పుల్లప్ప, సుదర్శన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


రహదారికి శంఖుస్థాపన చేస్తున్న పల్లె, కలెక్టర్



కలెక్టర్‌ను సన్మానిస్తున్న చీఫ్ విప్

ప్రధానితో సహా దేశ ప్రజలు కియా వైపు చూస్తున్నారు







పెనుకొండ మనం ప్రతినిధి : ప్రపంచ దిగ్గజ కియా కార్ల పరిశ్రమ నిర్మాణం పై దేశ ప్రధానితో సహా దేశ వ్యాప్తంగా ప్రజలంతా చూస్తున్నారని జిల్లాకలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నా రు. పెనుకొండ మండలం గుట్టూరు, మునిమడుగు పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. గుట్టూరు లో నిర్వహించిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే బి.కె.పార్థసారథిలు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారా నికే జన్మభూమి కార్యక్రమం నిర్వహి స్తోందన్నారు. రేషన్ కార్డులు, ఫించ న్లు, గృహనిర్మాణాలు, చంద్రన్నభూమి తదితర సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెనుకొండలో కియా కార్ల పరిశ్రమ ఏర్పాటు కావడం ప్రజల అదృష్టం అన్నారు. సోమందేపల్లి, రొద్దం, పెను కొండ మండలాల్లో కియా అనుబంధ సంస్థలు పెద్ద ఎత్తున ఏర్పాటు కానున్న యని, నిరుద్యోగులు ఇప్పటి నుంచి ఉద్యోగాల కోసం సన్నద్ధం కావాలని అన్నారు. నిరుద్యోగులు దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా 9841 రేషన్‌కార్డులు, 34300 ఫింఛన్లు, 1లక్షా 14వేల ఉపకారవేతనాలు, 420 చంద్రన్న భూమి క్లైంలు, 15వేల పని ముట్లు మంజూరు చేశామని ఆయన వివరించారు. ఎమ్మెల్యే బి.కె పార్థసారథి మాట్లాడుతూ పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్లే మన జిల్లాకు కృష్ణజలాలు అందుతున్నాయన్నారు. దీంతో ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పడానికి పెట్టుబడిదారులు వస్తున్నారన్నారు. కియా తో పాటు ఇతర పరిశ్రమలు నెల కొల్పడం వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా 50వేల ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేందుకే జన్మభూమి–మాఊరు కార్య క్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేదరి కం లేని ఆరోగ్యకర ఆనందదాయక సమాజం ఏర్పాటే ముఖ్యమంత్రి చంద్ర బాబు లక్ష్యం అన్నారు. రూ. 260 కోట్లతో నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతిగ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పనకు నిధులు మంజూరు అయ్యాయ న్నారు. అనంతరం గుట్టూరు ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూం ప్రారంభి ంచారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూ ర్తి, తహశీల్దార్ హసీనాసుల్తానా, జెడ్పిటీ సీ నారాయణస్వామి, ఎంపిపి యశోద కేశవయ్య, సర్పంచ్ శ్రీదేవి, మండల కన్వీనర్ శ్రీరాములు, ఇతర ప్రజాప్రతిని ధులు, అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజి తరువాయి..

నిర్వహిస్తున్నట్లు కణేకల్లు తహశీల్దార్ వాణిశ్రీ, ఎంపీడీఓ రెహనాబేగం అన్నారు. మంగళవారం కణేకల్లు మండలంలోని ఉడేగోళం, బ్రహ్మసముద్రం, బేణేకల్లు గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుసుకోని వాటిని పరిష్కరానికి కృషి చేస్తున్నట్లు తహశీల్దార్ వాణిశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. పింఛన్, ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. సమస్యలపై దరఖాస్తు చేసుకున్నా సమస్యలు పరిష్కారం కాలేదని ఉపాధి పనులలో కూలీ డబ్బులు రావట్లేదని అధికారులు దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు.

గుమ్మఘట్ట మండలంలో..

మండలంలోని మారెంపల్లి గ్రామంలో ఐదో విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగా 9 అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. రేషన్‌కార్డుకు సంబంధించి 2, ఇంటి పట్టాల కోసం 2, ఎన్టీఆర్ హౌసింగ్‌కు సంబంధించి 5 అర్జీలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అష్జల్‌ఖాన్, డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్, ఏపీఓ వెంకటేశ్ నాయక్, పశువైద్యాధికారి నవీన్‌కుమార్, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ మారెక్క, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాడి ఉత్పత్తులతోనే కరువు నివారణ సాధ్యం

ఎఫ్ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి





ప్రతిజ్ఞచేస్తున్న పాడిరైతులు, ఏఎఫ్‌సంస్థ ప్రతినిధులు

అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న ఏఫ్ ఎకాలజీ డైరెక్టర్ రామేశ్వర్‌రెడ్డి

కళ్యాణదుర్గం, జనవరి 2, మనంన్యూస్ : పాడి ఉత్పత్తులతోనే కరువు నివారణ సాధ్యమవుతుందని ఎఫ్ ఎకాలజీ సంస్థ డైరెక్టర్ వై వీ.మల్లారెడ్డి సూచించారు. మంగళవారం మున్సిపాలీటీ పరిధిలోని ఒంటి మిద్ది గ్రామంలో పాలడైరీ ప్రారంభించారు. ఈసందర్భంగా పాల ఉత్పత్తితో కలిగే ఆదాయం గురించి రైతులకు అవగాహన కల్పించారు. మెట్ట వ్యసాయం లాభసాటి కావాలంటే పాల ఉత్పత్తులు ప్రతి ఇంటా పెరగాలన్నారు. ఆదిశగా రైతులు కృషిచేస్తే భవిష్యత్తులో కరువు ఛాయలు కనిపించవన్నారు. గ్రామ సమైఖ్య సంఘం ఆధ్వర్యంలో పాల డైరీని ఏర్పాటు చేసుకోవడం ఆనందాయకమన్నారు. ప్రతి ఇంటికి పాడి ఆవులు, గేదెలను పోషించి పాల ఉత్పత్తిని ఆశించిన స్థాయిలో మెరుగుపరిస్తే కుటుంబాల భవిష్యత్తు ఢోకాలేదన్నారు. ఇదివరకే దేవాదుల కొండలో రైతులు సమిష్టిగా పాల ఉత్పత్తిని పెంపొందించుకుని ఆర్థిక వనరులను సమకూర్చుకున్నారన్నారు. అదే తరహాలోనే ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమానికి రైతులు, మహిళా సంఘాల సభ్యులు నడుం భిగించాలని పిలుపునిచ్చారు. కరువు పరిస్థితుల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంటనష్టం, వేరుశనగకు గిట్టుబాటు ధర, వాణిజ్యపంటల సాగు, గడ్డి పెంపకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రగతి బ్యాంక్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, మండల టీం లీడర్లు రమేష్, వెంకటేశ్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నేడు కమ్మవారిపల్లిలో జన్మభూమి

గోరంట్ల(డిసెంబర్2)మనం న్యూస్ : మండలంలోని కమ్మవారిపల్లి, కొండాపురం గ్రామ పంచాయతీ కేంద్రాల్లో 5వ విడుత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎ ంపిడిఓ ఆజాద్, తహశీల్దార మసూద్‌వలీలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఈకార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు. అలాగే అర్హులైన లబ్దిదారులు తమ సమస్యలను అధికారులు దృష్టికితీసుకురావాలన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

- **పేదలకోసమే చంద్రన్న బీమా పథకం**
- **ఆడపిల్లను రక్షిద్దాం**
- **జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల విద్యాధరణి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మల విద్యాధరణి

గోరంట్ల(డిసెంబర్2)మనం న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి నిమ్మల విద్యాధరణి కోరారు. మండలంలోని మండలంలోని గంగంపల్లి వానవోలు గ్రామ పంచాయతీ కేంద్రాల్లో స్పెషల్ ఆఫీసర్లు రత్నం, ఎంపిడిఓ జాద్, తహశీల్దార్ మసూద్‌వలీల ఆధ్వర్యంలో ఐదవ విడుత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని మొదటిరోజైన మంగళవారం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై చంద్రన్న బీమా పథకం పేద ప్రజలకు వరమని, 18 నుండి 70 సంవత్సరాలోపు వారికి ఐదురకాలు ఉపయోగాలతో పాటు రూ.5లక్షల వరకు బీమా సౌకర్యం పొందే అవకాశం వుందన్నారు. ప్రమాదవశాత్తు మృతిచెంది ఐదురోజుల్లోపు దరఖాస్తు చేసుకున్న అనంతరం 15రోజుల్లో బీమా ప థకం వర్తిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రాలు చేయలేని విదంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్నారని ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిదంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ బండిరాజా మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించాలని, ఆడపిల్లలు జరుగుతున్న బృణహత్యలకు కాపాడాలన్నారు. ప్రధానంగా ఆడపిల్లలను రక్షించాల్సిన అవసరం వుందని రాబో తరానికి ఆడపిల్లలు దొరకని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఆడపిల్లలు వల్ల నష్టాలు జరుగుతాయన్న అపోహ తొలగిపోవాలన్నారు. పిండ నిర్ధారణ పరీక్షలు చేయించడం ఆడపిల్ల పుడుతుందని అబార్షన్‌లు చేయించడం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అబార్షన్ చేసిన క్లినిక్‌లకు చేయించుకున్న వారిపై క్రిమినల్ కేసులుపెడతామన్నారు. ప్రధానంగా ప్రాతమిక ఆరోగ్య కంద్రంలో డిలవరీలు చేయించుకోవాలన్నారు. మొదటి సారిగా గర్భందాల్సిన మహిళకు రూ.5వేలు పారితోషికం ఇవ్వడంతోపాటు డిలవరీ ప్రభుత్వాసుపత్రిలో చేయించుకున్న అనంతరం వారి చిన్నారులకు ఉచిత వ్యాక్సిన్‌లు, పోలియో చుక్కలు వేయించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం 104, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన బాలింతలకు ఉచితంగా కిట్‌లు కూడా పంపిణీ చేయిస్తున్నాదన్నారు. అదేవిదంగా ట్రాన్స్‌కో ఎఇ బాలకృష్ణనాయక్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన పగలు ఏడుగంటలు సరఫరా వుంటుందని వ్యవసాయ కనెక్షన్ కలిగిన వారికి రెండు ఎల్ఇడి బల్బులు పంపిణీ చేశామన్నారు. గ్రామీణప్రాంతాల్లో ఒక సం స్థద్వారా ప్రతి విద్యుత్ స్థంబానికి ఒక ఎల్ఇడి బల్బు ఏర్పాటు చేయడం జరుగుతుదన్నారు. 5హెచ్‌పి మోటారు కలిగిన రైతులకు ఉచితంగా ప్రభుత్వం ద్వారా నూతన మోటర్లను పంపిణీ చేస్తామన్నారు. అనంతరం ఆయుష్ వైద్యురాలు రత్నా చిరంజీవి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రతిష్టాత్మకంగా ఆయుర్వేదమ ఆయూష్‌కు ప్రాణం పోషారని, దీని వల్ల దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయన్నారు. ఆయుష్ మందులు చెట్లవేర్లు, మూలాలు, ఆకుల ద్వారా తయారు చేయడం జరుగగుతుందని దీని ద్వారా స్త్రీల సంబంధిత వ్యాదులు, వాతరోగాలు, అన్ని రోగాలకు గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆయుర్వేద వైద్యశాలను సద్వినియోగం చేయించాలన్నారు. అలాలే ఇఓఆర్‌డి అంజినప్ప మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ప్రత ఇంటివద్ద మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. మార్చి 31 వరకు మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసి స్వచ్ గోరంట్లగా మార్చాలన్నారు. అనంతరం మండలానికి మంజూరైన రేషన్ కార్డులు, చంద్రన్న బీమా చెక్కులతోపాటు సంక్రాంతి కానుకలను ఎంపిపి జెడ్పిటిసి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రత్నం, మెడికల్ ఆఫీసర్ బండిరాజా, తహశీల్దార మసూద్‌అలి, ఇఓఆర్‌ఢి అంజినప్ప ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఎఓ విజయభారతి, అటవీశాకాధికారి రామకృష్ణ, ఉపాదిహామీ టెక్నీకల్ ఆఫీసర్ శివకుమార్, ఆర్ఐ నాగేంద్ర విఆర్‌ఓ రాబ్మోహన్, ఎస్ఐ సుధాకర్‌యావ్, ఎంపి నిమ్మల కిష్టప్ప తనయుడు నిమ్మల షిరీష్; మండల ఉపాధ్యాక్షులు భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ సోమశేఖర్, వానవోలు జన్మభూమి కార్యక్రమంలో ఎంపిడిఓ ఆజాద్ మండల విద్యాధికారి కలీముల్లా, సర్పంచ్ శ్రీరంగమ్మ, ఆర్ఐ దుర్గేష్, ఆర్‌డబ్ల్యుష్ జెఇ ఓబులేష్, ఎపిఓ షబ్బీర్‌భాషా, ఎపిఎం వెంకటనారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సారమ్మ, మండల పరిషత్ కార్యాలయ అధికారి జయచంద్రనాయక్‌తోపాటు ఇతర శాఖాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



లబ్దిదారులకు పంపిణీ చేస్తున్న రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు

పట్టణంలో జోరందుకున్న కూరగాయల విక్రయాలు

కళ్యాణదుర్గం, జనవరి02,మనంన్యూస్ : కళ్యాణదుర్గం పట్టణంలో కూరగాయల విక్రయాలు ఊపందుకున్నాయి. కూరగాయల మార్కెట్ బంద్ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పట్టణంలోని ప్రధాన కూడ లిలో రైతులు కూరగాయల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం వాల్మీకి సర్కిల్, టీసర్కిల్, బళ్ళారి, ముదిగల్లు, కన్నేపల్లి రోడ్లలో కూరగాయలను విక్రయిస్తున్నారు. దీంతో పాటు పాలకులు, అధికార యంత్రాంగం సహకారంతో తోపుడు బళ్ళపై కూరగాయలను విక్రయించే చర్యలు చేపడతూ వినియోగదారులకు బాసటగా నిలుస్తున్నారు.



కూరగాయలు విక్రయిస్తున్న దృశ్యం

నేడు రమణ మహర్షి 138వ జయంతి ఉత్సవం

తాడిపత్రి, జనవరి 2, మనం ప్రతినిధి : తాడిపత్రి పట్టణంలోని శివాలయం సమీపంలోని శ్రీ భగవాన్ రమణ మహర్షి ఆశ్రమంలో శ్రీ రమణ మహర్షి 138వ జయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మహేష్ తెలిపారు. ఉదయం 8.30 గంటలకు పూజ, 9గంటలకు ఆత్మవిచారణ, 11 గంటలకు అంధులకు దుప్పట్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 11.30 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, సాయంత్రం 5.30 గంటలకు వి.వి.బ్రహ్మంచే ఉపన్యాసము, రాత్రి 7గంటలకు అనంతపురము నృత్య కళా నిలయం సంధ్యామూర్తి ఆధ్వర్యములో భరత నాట్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు. భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరించాలి

జన్మభూమిలో గ్రామస్తులు వాగ్వివాదం



సమస్యలపై వాగ్వివాదినికి దిగిన గ్రామస్థులు

గోరంట్ల(డిసెంబర్2)మనం న్యూస్ : అధికారులు, ప్రజాప్రతినిదులు సభలు సమావేశాల్లో హామీలు ఇస్తున్నారేతప్పా ప్రజలసమస్యలు పరిష్కరించడం లేదని మండలంలోని కొండిరెడ్డిపల్లి గ్రామస్థులు మంగళవారం గంగంపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో వాగ్వివాదానికి దిగారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌తోపాటు అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని గత ఆరు నెలలుగా గ్రామంలో మంచినీటి మోటారు మరమ్మత్తులు చేయించక వ్యవసాయ బోర్లు, బావుల వద్దకు వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిదంగా గ్రామంలో లబ్ధిదారులు వున్నా కనీసం రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహలు మంజూరు చేయలేదని జన్మభూమి కమిటీ పేరుతో అర్హులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. తమ సమస్యలను జన్మభూమిలో అయినా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి నిమ్మల విద్యాధరణి, నిమ్మల శిరీష్, కన్వీనర్ సోమశేఖర్, ఎస్ఐ సుధాకర్‌యాదవ్ తదితరులు తమ సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే తాగునీటి సమస్యను పరిష కరించాలని సర్పంచ్, అధికారులకు సూచించారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న ఐసిడిఎస్ మహిళలు

గోరంట్ల, డిసెంబర్ 2, మనం న్యూస్ : హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌వారు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుశీల, సౌభాగ్యవతి, సారమ్మల ఆధ్వర్యంలో గంగంపల్లి, వానవోలు గ్రామాల్లో గర్బిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించి గర్బిణీలకు సాంప్రదాయ పద్దతిలో చీర, గాజులు సారెను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నిమ్మల విద్యాధరణి, జెడ్పిటిసి ఇందిరమ్మ, అంగన్‌వాడీసిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్ప పడిపూజ





మడకశిర, జనవరి 02, మనంప్రతినిధి : పట్టణంలోని తేరువీధిలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, గోరంట్ల సీఏ సుధాకర్‌రెడ్డిలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులైనారు.

ఘనంగా ఎమ్మెల్సీ సోదరుడు

గుండుమల జయప్ప జన్మదిన వేడుకలు

మడకశిర, జనవరి 02, మనంప్రతినిధి : మడకశిర మండలం గుండుమల గ్రామానికి చెందిన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం చైర్మన్, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరులు స్పెషల్ కాంట్రాక్టర్, తిరుమల క్రషర్స్ డైరెక్టర్ గుండుమల జయప్ప జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. గ్రామం, పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవన ఆవరణంలో వివిధ శాఖల అధికారులు, యూటీఎఫ్ నాయకులు, టీడీపీ నాయకులు, అభిమానుల నడుమ గుండుమల జయప్పకి శాలువా కప్పి, పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయుఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో సోదరులు గుండుమల రాధాకృష్ణ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు సి. నాగరాజు, నగర పంచాయితీ కమీషనర్ సంఘం శ్రీనివాసులు, ఆర్అండ్‌బి అధికారులు లక్ష్మీనరసింహప్ప, జెఈ మూర్తి, అభిమానులు శివన్న, బీహెచ్ రాయుడు, యుటీఎఫ్ సంఘం అధ్యక్షులు భూతన్న, స్టేట్ కౌన్సిలర్ నరసింహప్ప, జిల్లా కార్యదర్శి మహాలింగప్ప, మండల ప్రధాన కార్యదర్శి జోగప్ప, ఉపాధ్యక్షులు ఈశ్వర్, గిరిజమ్మ, కోశాధికారి ముద్దగిరియప్ప, నాయకులు ప్రభాకర్, రామకృష్ణ, ఓబన్న, సీఆర్ రాజు, హనుమంతరాయప్ప, లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.



జయప్పకు శుభాకాంక్షలు తెలుపున్న అభిమానులు

మాంసపు ధరలను నియంత్రించాలి



మాంసపు ధరలను నియంత్రించాలని ధర్నా చేస్తున్న సీపీఐ పార్టీ నాయకులు

తాడిపత్రి, జనవరి 2, మనం ప్రతినిధి : తాడిపత్రి పట్టణంలో మాసము అధిక ధరలకు విక్రయిస్తున్నారని, వీటిని నియంత్రించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. మంగళవారం స్థానిక గాందీకట్ట కూడలి ప్రాంతంలో ఆందోళన చేపట్టారు. మిగిలిన ప్రాంతాల కంటే తాడిపత్రిలో చికెన్ అధిక ధరలకు విక్రయిస్తున్నారని, మటన్ ఎక్కువ ధర ఉండటంతో ఎక్కువ మంది చికెన్‌కు ముగ్గుచూపుతున్నారని అయితే ఇటీవల రూ.20 నుంచి రూ.30 వరకు ధర అమాంతంగా పెంచేశారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో చికెన్ ధర తక్కువగా ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిత్యావసర కూరగాయల ధరలను కూడా అదుపులోకి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి రంగయ్య, నారాయణరెడ్డి, వెంకటరాముడు, ఉమాగౌడు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి చైతన్యసభను జయప్రదం చేద్దాం

కళ్యాణదుర్గం, జనవరి02,మనంన్యూస్ : ఈనెల 10వ తేదీన కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించే వాల్మీకి చైతన్య సభను జయప్రదం చేయాలని వీఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుటారి అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో తాలూకా నాయకులు సమావేశం నిర్వహించారు. వాల్మీకులను అన్ని రంగాల్లో చైతన్య పరచడమే వీఆర్‌పీఎస్(వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి) లక్ష్యమన్నారు. ఇదివరకే వాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మనప్రాంతంలో వాల్మీకులకు చేరవేయాలన్నారు. ఆర్థిక, సామాజిక, విద్యా రంగంలో వెనుకబడ్డ వాల్మీకులను చైతన్య పరచాలని కోరారు. ఈ చైతన్య సదస్సుకు వీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్ హాజరవుతరాన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండీ సుధాకర్, పూజారి మంజునాథ్, ప్రకాష్, మంజు రాజు, తలారీ జయరామ్, హరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వీఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షున్ని అభినందిస్తున్న దృశ్యం

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



అనాథలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం టౌన్, జనవరి 2 మనం న్యూస్: అనంత స్టూడెంట్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (ఏఎస్‌డీవో) ఆధ్వర్యంలో వృద్ధులకు, అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక రైల్వేస్టేషన్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేని అనాథలు చలికాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా.. అలాంటి వారికి తమవంతు సహాయంగా ఏఎస్‌డీవో నాయకులు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్‌డీవో అధ్యక్షులు జితిన్, కార్యదర్శి అనీష్, నవీన్, చిరు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని విక్రయించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నాయీబ్రాహ్మణ వృత్తిదారు సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెనకచెర్ల బాలయ్య డిమాండ్



డీటీకి వినతి పత్రం అందజేస్తున్న నాయీబ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నాయకులు

అనంతపురం టౌన్, జనవరి 2 మనం న్యూస్: ప్రభుత్వ భూమిని ఎన్‌వోసీలు సృష్టించి ఆ స్థలాన్ని స్థిరాస్తి పేరుతో విక్రయించి మోసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయీబ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెనకచెర్ల బాలయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు నాయీబ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నాయకులు అనంతపురం రూరల్ డిప్యూటీ తహసిల్దార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. రూరల్ మండల పరిధిలోని కురుకుంట గ్రామంలో సర్వేనెంబర్ 95-3లో ఉన్న ప్రభుత్వ భూమిని రేగడికొత్తూరు ఓబులేసు అనే వ్యక్తి ఎన్‌వోసీని సృష్టించి ఆ భూమిని 2013లో దాదాపు 155 కుటుంబాలకు విక్రయించారన్నారు. అనంతరం ఆ స్థలంలోకి కొనుగోలు చేసిన వ్యక్తులు వెళ్లగా అప్పటికే కొందరు ఆ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారన్నారు. ఇది తమ స్థలం అని అడిగితే, ఇది ప్రభుత్వ భూమి అని వారు చెప్పారన్నారు. దీంతో 155 కుటుంబమాలు ఏమి చేయాలో దిక్కుతోచక రేగడికొత్తూరు ఓబులేసును ప్రశ్నిస్తే.. అతను పొంతన లేని మాటలు చెబుతున్నారన్నారు. ప్రభుత్వ భూమిని విక్రయించి మోసం చేసిన ఓబిలేసుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రవికుమార్, నాయకులు నరసింహులు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

మౌజన్ కేసు సీబీఐకి అప్పగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

అనంతపురం టౌన్, జనవరి 2 మనం న్యూస్: ఇటీవల మౌజన్ ఎండీ ఫరూఖ్‌ను అతి కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును నీరుగార్చేందుకు ఒక సైకో హత్య చేశారని పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మౌజన్ ఎండీ ఫరూక్ హత్యకేసు సీబీఐకి అప్పగించి వాస్తవాలను వెలికితీయాలన్నారు. అదేవిధంగా హత్యకు గురైన మౌజన్ కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఇళ్లు, పింఛన్, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కోరారు. 4వ తేదీన ఈద్గా మసీదు నుంచి భారీ ప్రదర్శనగా క్లాక్‌టవర్ మీదుగా కలెక్టరేట్ వద్దకు చేరుకుని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు దాదాగాంధీ, వైసీపీ అనంతపురం అర్బన్ సమన్వయ కర్త నదీమ్ అహ్మద్, ఇన్సాఫ్ నాయకులు జాఫర్, అలీఫ్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ప్రభాకర్, మల్లికార్జున, బాలపెద్దన్న, మౌలానా, ఖాస్మి, మౌలానా జాఫర్, టీడీపీ నాయకులు కలీఖుల్లాఖాన్, అడ్వకేట్ అబ్దుల్ రజాక్, ముస్లిం నాయకులు షెక్షావలి, జమీర్, ఏఐటీయూసీ నాయకులు నరసింహులు, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్, బంగారు బాషా తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

రోగులకు పండ్లు పంపిణీ

అనంతపురం, జనవరి 2 మనం న్యూస్: నూతన సంవత్సరం పురస్కరించుకుని జిల్లా సర్వజన ఆసుపత్రిలోని రోగులకు జన సేన పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సేవాదృక్పథంలో ప్రజల సమస్యల పట్లచేస్తున్న పోరాటాన్ని కార్యకర్తలు కూడా ఆయన బాటలో నడవటానికి చేసే ప్రయత్నంలో భాగంగానే రోగులకు పండ్లు పంపిణీ చేశామన్నారు. కొత్త సంవత్సరంలో అందరూ ఆరోగ్యం, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. దాదాపు 1000 మందికి పైగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబురావు, అవుకు విజయకుమార్, సిద్ధు, వెంకటనారాయణ, రామాంజి, కృష్ణ, ఈశ్వర్, నాగేంద్ర, సాగర్, నరేష్, రాజేష్, విశ్వ, సాయి, మంజు, పవన్, భాస్కర్, రామాంజనేయులు, శ్రీనివాసులు, టీపీ రామన్న, మురళి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ సభకు భారీగా తరలిరండి

నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయీబ్రాహ్మణ సేవా సంఘం

అనంతపురం, జనవరి 2 మనం న్యూస్: ఈ నెల 30వ తేదీన విజయవాడ బెంజిసర్కిల్‌లో జరిగే నాయీబ్రాహ్మణ మహాసభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున నాయీబ్రాహ్మణులు హాజరై జయప్రదం చేయాలని నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించి మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే మహాసభకు జిల్లావ్యాప్తంగా ఉన్న నాయీబ్రాహ్మణులతో తరలివెళ్తున్నట్లు చెప్పారు. నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ మహాసభ ద్వారా ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామన్నారు. కావున ఈ మహాసభకు పెద్ద ఎత్తున నాయీబ్రాహ్మణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, నరసింహులు, డిష్ శీనా, విజయభాస్కర్, బంకు శీనా, నాగరాజు, మల్లికార్జున, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన

తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీవో శ్రీనివాసులు

రాప్తాడు, జనవరి 2 మనం న్యూస్: సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన సాధ్యమని తహసిల్దార్ నాగభూషణం, ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని భోగినేపల్లి, పాలచెర్ల గ్రామాల్లో ఐదవ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలచెర్లలో విద్యార్థులకు నూతన ఒరవడితో బోధన, నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అత్యంత వెనుకబడిన కులాల విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఫీ రీఎంబర్స్‌మెంట్ ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. ఉపకార వేతనాలు అందిస్తోందన్నారు. విద్యార్థులకు వారికి నైపుణ్యంతో కూడిన శిక్షణ అందిస్తోందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఆదరణ పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ పనిముట్లు మంజూరు చేస్తోందన్నారు. పేదలకు వివాహ సమయంలో చంద్రన్న పెళ్లి కానుకగా రూ.30 వేలు అందిస్తోందన్నారు. బీసీ సంక్షేమ సహకార సమాఖ్య తరపున 40 మంది బంద సభ్యులుగా ఏర్పడితే వారికి రుణాలు మంజూరు చేస్తామన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందేశాన్ని వినిపించారు. భోగినేపల్లి గ్రామంలో స్పెషలాఫీసర్ గురుమూర్తి, ఏఈ వెంకటేశ్వర్లు, వెలుగు ఏపీఎం గోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ గంగాధర్, భోగినేపల్లి రమేష్, రాము, ఓబిరెడ్డి, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు. పాలచెర్ల గ్రామంలో రామ్మోహన్‌రెడ్డి, గోపాల్, పెదయ్య, కష్టారెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో



మాట్లాడుతున్న తహసీల్దార్

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

విద్యతోనే మహిళలకు రాజ్యాధికారం

రన్ ఫర్ ఉమెన్ ర్యాలీలో సాకే నరేష్

అనంతపురం టౌన్, జనవరి 2 మనం న్యూస్ : దేశంలో మహిళలకు విద్యతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ పేర్కొన్నారు. 3న సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం రన్ ఫర్ ఉమెన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు జరిగింది. ఈ సందర్భంగా సాకే నరేష్ మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం ప్రతి పోలీసు స్టేషన్‌లో జీపీఎస్ విధానాన్ని తీసుకురావాలన్నారు. అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో మహిళా పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్త్రీ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన సావిత్రిబాయి అందరికీ ఆదర్శనీయురాలన్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అడుగు జాడల్లో ప్రతి మహిళ నడవాలన్నారు. అలాగే మహిళలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మహిళా సాధికారతే ధ్యేయంగా చిత్తశుద్ధితో పని చేసినప్పుడే మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగలరన్నారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షులు బీసీ సురేష్, వేణు, ప్రసాద్, మంజు, అంజలి, శైలజ, సుప్రజ, రమాదేవి, మనీసా, శ్రీలక్ష్మీ, మౌనిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.



ఓట్లకుంట దుర్వాసన కుంట

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన

రాయదుర్గం టౌన్, జనవరి 02, మనంన్యూస్ : పట్టణంలోని 28వ వార్డులో ఓట్లకుంటా దుర్వాసనకు నిలయంగా మారింది. అక్కడ ఉన్నటువంటి కుంటా బహిరంగంగా మలవిసర్జన, ప్రభుత్వ నిధులతో కట్టించిన మరుగుదొడ్డి అసాంఘిక కార్యకలాపాలకు తప్ప ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరమైన విధంగా లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుంటలో గుర్తుతెలియని వ్యక్తులు చేపల పెంపకం ద్వారా అవి దానిలో చేపలు చనిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. స్థానికులు సాయంత్రం అయితే చాలు ఇంటిని వదిలి బంధువుల ఇండ్లకు వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇక పగలైతే వండిన అన్నంను కూడా ఆ వాసనకు తినలేని పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఈ విషయంపై స్థానికులు చోడమ్మ, అన్నపూర్ణలు మాట్లాడుతూ.. కమీషనర్ దృష్టికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని వాపోయారు. కుంటా వల్ల రోగుల బారిన పడుతున్నామని, సాయంత్రం 7 గంటలైతే చాలు దోమలు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిపోతుందన్నారు. ఒకప్పుడు వేణుగోపాల స్వామికి అభిషేకానికి ఈ నీరు వాడేవారని, ఇప్పుడు మురుగు నీరులా తయారై తమ ప్రాణాలను తీస్తున్నాయన్నారు. మున్సిపల్ శాఖ వారు నిర్మించిన మరుగుదొడ్డి ఎందుకు ఉపయోగం లేకుండా పోతోందని ఉమాపతి అనే వ్యక్తి తెలియజేశారు. దీనిపై కమీషనర్‌ను వివరణ కోరగా ఓట్లకుంటా చెరువుకు మూడుసార్లు బ్లీచింగ్ ఫౌడర్ కార్మికులు వేస్తున్నారని, మరుగదొడ్డి విషయానికొస్తే నాలుగు సార్లు టాప్‌లను మరమ్మత్తులు చేయించామని తెలిపారు.





సీపీఐ నాగార్జున మాట్లాడుతూ..

ఈ ప్రభుత్వం, మున్సిపల్ శాఖ ప్రజలు రోగాల భారీ పడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. సమస్యను వెంటనే తీర్చకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. బీసీ సెల్ అధ్యక్షులు పోరాల్ ధనార్జన్ మాట్లాడుతూ.. ఓట్లకుంటా వల్ల ప్రజలు బయట తిరిగే పరిస్థితి లేదని వాసన వల్ల ప్రజల ఆరోగ్యంపై పడుతుందని మంత్రి కాలవ శ్రీనివాసులు ఓట్లకుంటాపై చేసిన వాగ్దానాలు బోటింగ్ యూనిట్ చేయిస్తామని చెప్పారు. అది వెంటనే తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రిగ్స్ పోటీల్లో ముట్టాల విద్యార్థుల హవా

ఆత్మకూరు, జనవరి 2 మనంన్యూస్ : మండల పరిధిలోని ముట్టాల జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థులు గ్రిగ్స్ పోటీల్లో స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ సాధించారు. గత సంవత్సరం డిసెంబర్ 31న నార్పలలో జరిగిన 9వ గ్రిగ్స్ పోటీల్లో ముట్టాల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో 100 మీటర్ల, 200 మీటర్ల పరుగుపందెంలో లత ప్రథమస్థానం సాధించింది. 400 మీటర్లలో లత, షంషాద్, రేణుకజ్యోతి ప్రథమస్థానంలో నిలిచారు. అలాగే హైజంప్‌లో రేణుక ద్వితీయస్థానం, లత లాంగ్‌జంప్‌లో తృతీయస్థానంలో నిలిచారు. ఇందులో వ్యక్తిగత స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ లత సాధించింది. బాలుర విభాగంలో భరత్ 1500 మీటర్ల పరుగుపందెంలో ప్రథమస్థానం, 800 మీటర్లలో ద్వితీయ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, పీఈటీ జగన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



'జన్మభూమి – మా ఊరు'లో రగడ



అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్థులు

ఓబుళదేవరచెరువు, జనవరి 02 (మనం న్యూస్): మండల పరిధిలోని, టి.కుంట్లపల్లి, వెంటాపురం గ్రామాలలో మంగళవారం జరిగిన ఐదవ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో గ్రామస్థులు అధికారులు ప్రజప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. సభ ప్రారంభం కాగానే టి.కుంట్లపల్లి గ్రామస్థులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని అధికారులు ప్రజా ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపు సభకు ఆటంకం కలిగింది. అనంతరం స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, ఎం.పి.పి. ఇస్మాయిల్ కలగజేసుకొని గ్రామస్థులతో మాట్లాడారు. బిల్లుల కోసం జన్మభూమి కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉపాధి హామీ నేట్ బిల్లులు కావాలి అంటే వెయ్యిరూపాయలు లంచం ఇచ్చుకోవాలని అలా ఇవ్వని పక్ష్యంలోసవాలక్ష సమస్యలు సృష్టించి బిల్లులు నిలుపుదల చేస్తున్నారని సభ దృష్టికి గ్రామస్థులు తెచ్చారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం అని మీరెవ్వరికి డబ్బులు లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని మీ బిల్లులు త్వరగా అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు శాంతించారు. అనంతరం సభ యదావిధిగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, తహశీల్దార్ ఎల్. రెడ్డి, ఎం.పి.డి.ఓ. నాగరాజు, జడ్.పి.టి.సి. ఓబుళరెడ్డి, ఎం.పి.పి. ఇస్మాయిల్, మండల కన్వీనర్ శంకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే చాంద్‌బాష, కమిషనర్ ప్రమీళ



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న చాంద్‌బాష



అర్హులైనవారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ

కదిరి, జనవరి 02 (మనం ప్రతినిధి): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు, తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. పట్టణంలోని కుటాగుళ్ళ లోని జడ్.పి. ఉన్నత పాఠశాల ఆవర్ణంలో జరిగదిన ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీథంగా పేదలందరికి సంక్షేమ పథకాలు అందజేయలన్న ఆశయంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ప్రజలే ముఖ్యం అన్నదే ముఖ్యమంత్రి నినాదం అని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు కలిసి కట్టుగా ప్రజల ముందుకు వచ్చి వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్వానంగా ఉన్న ప్రజల సంక్షేమం కోసం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు జేస్తున్న ఘనత ముఖ్యమంత్రిదేనన్నారు. అవినీతి రహిత పాలన అంధిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల రాష్ట్రంలోని మెజారిటీ ప్రజలు సానుకూలంగా ఉన్నారన్నారు. పేదల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి దోహదపడేందుకు సాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలన్ని ప్రజలకు వివరించారు. చంద్రన్న భీమా, దుల్హన్ తదితర పథకాల ద్వారా ఎంతో మంది నిరుపేదలు లబ్ధిపొందారన్నారు. పార్టీ సభ్యత్వం స్వీకరించిన ప్రతి ఒక్కరు ఏదోవిధంగా లబ్ధి పొందారన్నదే పార్టీ ఆశయం అని పేర్కొన్నారు. నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. రేషనుకార్డు లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలకు సంబంధించి ఆరు రకాల వస్తువులను ఆయన అందజేసారు ఈ కార్యక్రమంలో కదిరి మునిసిపల్ కమీషనర్ ప్రమీళ, 36వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్, మైనోద్దీన్, యస్.సి. కార్పోరేషన్ డైరెక్టర్ దేవానంద్, మహిళ కమీషన్ డైరెక్టర్ పర్వీన్‌బాను, నాయకులు ఆల్ఫా ముస్తఫా, షౌకత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన మహిళలు



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న చాంద్‌బాష

సమస్యలు పరిష్కారం చేయని జన్మభూమి మాకెందుకు?



అధికారులను నిలదీస్తున్న జీనులకుంట గ్రామస్థులు

గాండ్లపెంట జనవరి 02 (మనం ప్రతినిధి) : గాండ్లపెంట మండలం గొడ్డువెలగల, జీనులకుంట పంచాయితీలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం పలు ఆందోళనలకు దారితీసింది. లబ్దిదారులు గత మూడు సంవత్సరములుగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. గాని పరిష్కరించట్లేదని అధికారులను నిలధిసారు. ప్రజా సమస్యలు అటుంచితే సభకు ప్రజలే కరువయ్యారు. జీనులకుంట పంచాయితీలో రంగారెడ్డి అనే వ్యక్తి ఫించను తీసుకోవాడానికి అన్ని అర్హతలు నాకు ఉన్న రెండు సంవత్సరముల నుండి రేపోమాపో ఇస్తామంటు ఎందుకు ఇవ్వట్లేదని ఈ.ఓ.ఆర్.డి. ఆనందయ్యా ను నిలధీసారు. కామనూరు పక్కీరమ్మ, రంగా రెడ్డి, మరికొందరు లబ్దిదారులు మా సమస్యలు తీర్చని ఈ జన్మభూమి కార్యక్రమం మాకు ఎందుకని అధికారులను నిలధీసారు. అధికారు లు వీరికి ఎదోక విధంగా నచ్చజేపాడానికి ప్రయత్నించి అంతటితో జన్మభూమిని ముగించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధి కారులు తహశీల్దారు శ్రీనివాసులు, ఈ.ఓ.ఆర్.డి. ఆనందయ్య , అధికారులు పాల్గొన్నారు.

నర్శింహుని హుండీ లెక్కింపు

కదిరి జనవరి 02 (మనం ప్రతినిధి): శ్రీ ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో మంగళవారం హుండి లెక్కింపు జరిగింది. హుండి లెక్కింపు ద్వారా ముపైఏడు లక్షల తొంబైమూడు వేల ఐదువందల ఎనబై (39.93) లక్షల రూపాయలు 62 గ్రాముల బంగారం 1 కేజి 300 గ్రాముల వెండి ఈ మొత్తం 41 రోజులకు వచ్చిందని ఆలయ చైర్మెన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, కార్యనిర్వాహణాధికారి వెంకటేశ్వరరెడ్డిలు తెలిపారు. ఈ లెక్కింపులను గ్రామీణ బ్యాంక్ సిబ్బంది పర్యవేక్షణాధికారి అక్కిరెడ్డి, పాలక మండలి సభ్యులు ఇద్దే రఘునాథరెడ్డి, సూరగాని రవికుమార్, కరె నాగరాజు పాల్గొన్నారు.


పూలే దంపతులకు 'భారతరత్న' ఇవ్వాలి

ఆర్ఈఎఫ్ అధ్యక్షుడు సాకే రామచంద్ర

అనంతపురం టౌన్, జనవరి 2 మనం న్యూస్: దేశ ప్రజల కోసం చేసిన సేవలను గుర్తిస్తూ పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సాకే రామచంద్ర ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహిళా అభ్యుదయ వాది, మహిళా హక్కుల కోసం సావిత్రిబాయి అవిరామ కృషి చేశారన్నారు. ఆమె భర్త పూలే ఆశయాలకు అనుగుణంగా పెళ్లయిన తర్వాత కూడా చదువును కొనసాగించి దేశంలో మొదటిసారిగా బడుగు బలహీన వర్గాల కోసం పాఠశాలలు నెలకొల్పి వారిలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన తొలి ఉపాధ్యాయురాలన్నారు. దళిత, బహుజనుల్లో చైతన్యం రావాలంటే చదువే ప్రధాన కారణమని ఆ రోజుల్లో చదువుకు ప్రధాన ప్రాధాన్యం ఇచ్చారన్నారు. పీడిత, అగ్రవర్ణాల చేత స్త్రీలు అవమానాలకు గురికాకుండా స్త్రీ జాతి ఔనత్యాన్ని ఈ దేశానికి ఎంతో అవసరమన్నారు. ఈ దేశ ప్రజలకు ఆమె చేసిన సేవలను కొనియాడుతూ భారతరత్న బిరుదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం అనంతపురం నగరంలోని ఆదిమూర్తినగర్‌లో గల మహిళా హాస్టల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సభ జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి దళిత బహుజనులందరూ తప్పక హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సమస్యలపై జన్మభూమిలో గొడవ

నంబులపూలకుంట, జనవరి 02 (మనం న్యూస్): నంబులపూలకుంట, గోకనపల్లి జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పంచాయితీ పరిధిలోని అర్హులైన ప్రజల సమస్యలను పరిష్కరించలేదని సర్పంచ్ రామాంజులు రెడ్డి అధికారులతో గొడవపడ్డారు. ఫించనులు, భూ సమస్యలు, ఎన్.టి.ఆర్. గృహాలు తదితర సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహిస్తున్నారు. గత జన్మభూమిలో ఇచ్చిన ఆర్జీల సమస్యలను తొందరగా పరిష్కరించడంలేదని అన్నారు. దీనితో అధికారులకు ప్రజలకు మధ్య వాదోపవాదం జరిగింది. అయితే అధికారులు ప్రజలకు పరిష్కారము కాని సమస్యలపై చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. దీనితో వాదోపవాదం సర్దుమనిగింది. గ్రామ సభలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చదివి వినిపించారు. మీ సమస్యలు ఏమైన ఉన్న అర్జీ రూపంలో తమకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి. అధికారులు ప్రత్యేక అధికారి లక్ష్మి నరసయ్య, ఎం.పి.డి.ఓ. వెంకట రామిరెడ్డి, వి.ఓ.ఆర్.డి. కమలాబాయి, మండల స్థాయి అధికారులు యస్.ఐ. రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమంలో అధికారులను నిలదీస్తున్న లబ్ధిదారులు



కేకును కట్‌చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియచేస్తున్న దృశ్యం

2019లో దుర్గంకోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

పార్టీకి దూరమైన నేతలకు కాంగ్రెస్ పార్టీలో చోటు కల్పిస్తాం

ఐక్యతా భావంతో టీడీపీని ఎదుర్కొందాం

175 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తోంది

ఏపీసీసీ రఘువీరారెడ్డి

కార్యకర్తలకు క్షమాపణ చెప్పిన రఘువీరా

కళ్యాణదుర్గం, జనవరి 2, మనం న్యూస్: 2019 సార్వత్రిక ఎన్నికలో దుర్గంకోటపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక కళ్యాణదుర్గం భవన్‌లో కేక్‌ను కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఉదయం 10గంటల నుండి 1గంటవరకు కార్యకర్తల మధ్యలో కూర్చుని నాయకులు, కార్యకర్తలు తెలియచేసిన విషయాలను విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో తాను చేసిన తప్పిదాన్ని కార్యకర్తలకు తెలియచేస్తూ క్షమాపణ చెప్పారు. నష్టపోయిన కార్యకర్తలకు లబ్ధిచేకూర్చడమే తమలక్ష్యమని హామీ ఇచ్చారు. పార్టీకి దూరమైన నేతలను కాంగ్రెస్‌లో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. తనను నమ్ముకున్న నియోజకవర్గ ప్రజలను నిరాశపరిచానని, నేడు ప్రజలు పడుతున్న కష్టాలను చూసి తనకు బాధకలుగుతోందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం ద్వారా న్యాయం జరుగుతుందనే ఆశలేదని స్పష్టం చేశారు. ఇటీవల తాను 73 గ్రామ పంచాయతీల్లో పర్యటిస్తే అనేక సమస్యలు తమదృష్టికి వచ్చాయన్నారు. గత ఎన్నికల్లో తాము టీడీపీకి ఓట్లు వేసి తప్పిదం చేశామని ఎంతోమంది తమవద్ద ఆవేదన వ్యక్తం చేశామన్నారు. కాంగ్రెస్‌లో ఉంటూ లబ్ధిపొంది ఇతరపార్టీల్లోకి వెళ్ళిన పెద్దమనుషులు గ్రామాల్లో తీవ్రనష్టం చేశారని తెలిపారు. స్థానిక లోటుపాట్లను చూసేబాధ్యత నాదేఅని కార్యకర్తలకు హామీఇచ్చారు. అనేక కార ణాలవల్ల పార్టీకి జరిగేనష్టం జరిగిపోయింది..... ఇప్పటికైనా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే విజయం మనదేనని కార్యకర్తల్లో ఆశలు నింపారు. రెండుమూడు నెలల్లో నియోజకవర్గంలోని 197 గ్రామాల్లో నిరాడంబరంగా అవసరమైతే మోటార్‌సైకిల్‌పై వెళ్ళి ప్రజలతో మమేకం అవుతామన్నారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్‌పార్టీకి సానుకూల వాతావరణం లభిస్తోందన్నారు. త్వరలో మండలాల వారీగా నాయకులు, కార్యకర్తలతో చర్చించి రాజకీయ అవగాహనై కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. రోజురోజుకు కాంగ్రెస్ బల పడుతుండటంతో టీడీపీ, వైఎస్‌ఆర్‌సీపీ నాయకుల్లో ఆందోళన మొదలయ్యిందన్నారు. కాంగ్రెస్ బలపడితే జగన్‌పార్టీ బలహీనపడుతుందని, తద్వారా టీడీపీకే లాభమని ఈ ప్రాంతంలో చర్చసాగుతోందన్నారు. అయితే టీడీపీ వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని ఓట్లతో బుద్ధిచెప్పేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఇందులో భాగంగానే రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ఇదివరకే గ్రామాల్లో పర్యటిస్తే పెన్షన్లు, రేషన్‌కార్డులు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఉపాధిబిల్లులు తదితర వాటిపై పేదల నుండి 59వేలు ఫిర్యాదులందయ్యాన్నారు. వాటి పరిష్కారం కోసం ఆయా మండలాల తహశల్దార్, ఎంపీడీఓలకు నకలుకాపీలను అంజేస్తూ జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్‌కు కూడా నివేదిక అందించడం జరిగిందన్నారు. వీటన్నిటి పరిష్కారం కోసం ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో నాయకులు పేదల పక్షాన నిలబడి అధికారులను, పాలకులను నిలదీయాలని సూచించారు. నియోజక వర్గం పరిధిలోని 130 చెరువులకు నీరందిస్తామని స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014లో కళ్యాణదుర్గం పర్యటన సందర్భంగా హామీ ఇచ్చారన్నారు. అయితే నాలుగేళ్ళు గడుస్తున్నా చెరువులకు నీరొచ్చిన పాపానపోలేదని విమర్శిఃచారు. నాటికీ, నేటికీ టీడీపీని కాంగ్రెస్ పార్టీ వెంటాడుతోందన్న విషయాన్ని గుర్తుచేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం చివరిదాకా పోరాడుతామన్నారు. ఏదిఏమైన కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేస్తే బంగారు భవిష్యత్ ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ సీనియర్ నాయకులు బాలానరేంద్రబాబు, డీసీసీ,కార్యదర్శి ఐ.సుధీర్, కన్వీనర్లు రాయపాటి అశోక్, బోయనాగరాజు, ఈనర్న మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, కృష్ణమూ ర్తి, నగేష్, బాలాశీన,కిశోర్ తది తరులు పాల్గొన్నారు.



కార్యకర్తల మధ్యలో కూర్చుని సమస్యలు వింటున్న రఘువీరా

ప్రగతికి ఊతం

అట్టహాసంగా 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమం

ప్రజల కష్టాలను తీర్చడమే జన్మభూమి లక్ష్యం

మెరుగైన పరిపాలనే ప్రభుత్వ ఆశయం

ఎమ్మెల్యే ఉన్నం



'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

కళ్యాణదుర్గం, జనవరి 2, మనం న్యూస్: 5వ విడుత జన్మభూమి–మా ఊరు కార్యక్రమం మంగళవారం కళ్యాణ దుర్గం ప్రాంతంలో అట్టహాసంగా ప్రారంభమయ్యింది. సమ స్యలు తెలియచేసేందుకు ప్రజలు వందలసంఖ్యలో తరలి వచ్చారు. మండల పరిధిలోని గోళ్ళ గ్రామంలో ఆగ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి అధ్యక్షతన జన్మభూమి మా – ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా ఎంఎల్‌ఏ ఉన్నం హ నుమంతరాయచౌదరి హాజరయ్యా రు. స్పెషల్‌ఆఫీసర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం ఇదివరకు రాష్ట్రంలో జరిగిన వివిధ రకాల అభివృద్ధి పథకాలకు సంబంధించిన వివరాలను తెలియచేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ప్రజల కష్టాలను తీర్చడమే జన్మభూమి – మాఊరు లక్ష్యమన్నారు. జన్మభూమిలో ప్రజలు అధికారుల, పాలకుల దృష్టికి తెచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషిచేయడం జరుగుతుంద న్నారు. అన్ని శాఖల అధికారులు జన్మభూమికి హాజరుకా వడం జరిగిందన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయాగ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల నుంచి వచ్చే సమస్యలను విని వాటిపరిష్కార మార్గాలపై వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించుకునేందుకు ఇది మంచివేదిక అని ఎంఎల్‌ఏ వివరించారు. గోళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో 460 మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఇక 16 మం దికి కొత్తగా మంజూరు చేయాల్సి ఉందని, శాబావి గ్రామం లో సీసీరోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేయాల్సి ఉందని వైస్‌ఎంపీపీ వెంకటేశులు తెలియచేశారు. గతంలో రూ.86200 మాత్రమే ఈ గ్రామానికి పెన్షన్ నగదు అందేన్నారు. కాని ముఖ్యమం త్రి చంద్రబాబు కాలంలో ప్రతినెలా రూ.4.80లక్షలు పెన్షన్ అందుతోందన్నారు. పెన్షన్లు, రేషన్‌కార్డులు, డ్రిప్పు, సబ్సిడీ రుణాలు, తదితర అన్నిరకాల సంక్షేమ ఫలాలు పారదర్శకం గానే అమలవుతున్నాయని, వాటికి సంబంధించిన వివరా లను తెలియచేశారు. చంద్రన్నబీమా ప్రజలకు మంచివరమ ని, ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచిం చారు. చెరువులకు నీరందించే కార్యక్రమాన్ని త్వరలో ప్రారం భిస్తామని ప్రజలకు తెలియచేశారు. అనంతపురం నుండి కళ్యాణదుర్గం వయా రాయదుర్గం, మల్కాల్మూరు వరకు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం కోసం రూ.250 కోట్లు మంజూరయ్యాయని తెలియచేశారు. అంతేకాక విద్యా,వైద్య, సామాజిక తదితర అన్ని రంగాలను మెరుగుపరిచి ప్రజలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకోసం ముఖ్యమంత్రి నిరం తరం కృషి చేస్తున్నారని తెలియచేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజినేయులు, మాజీ ఎంపీపీ మల్లికార్జున, ఎంపీపీ మంజులాకొళ్ళప్ప, జడ్పీటీసీ కొల్లా పురప్ప, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షాహిన్‌షా, డాక్టర్ రంగనాథ్‌లతో పాటు అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలి: మున్సిపల్ చైర్‌పర్సన్

సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి లబ్ధిచేకూరాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కీరామలక్ష్మి గోవిందప్పలు సూచించారు. పట్టణంలోని 12,13,14 వార్డులలో జన్మభూమి – మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కమీషనర్ వెంకటేశులు, సివిల్‌సప్లైస్ డీటీ విజయలక్ష్మి, డీఈ వెంకటసుబ్బయ్య, మాజీచైర్మన్ వైపీరమేష్‌లు పాల్గొనగా ముఖ్యఅతిథిగా ఉన్నం మారుతి చౌదరి హాజరయ్యారు. ఇదివరకు మున్సిపాలిటి పరిధిలో చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను చైర్మన్ బిక్కీరామలక్ష్మిగోవిందప్పలు వివరించారు. ఆయా వార్డుల్లో ఎంతమందికి పెన్షన్లు అందుతున్నాయి..? సబ్సిడీ రుణాలు, రేషన్‌కార్డులు, ఎన్‌టీఆర్ హౌసింగ్ గురించి ప్రజలకు వివరించారు. వార్డుల్లో విద్యుత్ స్థంబాలు లేకపోవడంతో ఇళ్ళకు సర్వీసులు తీసుకోవడం ఇబ్బందిగా ఉన్నదని స్థానికులు విన్నవించారు. ఇందుకు స్పందించిన ఏఈ గంగాధర్ వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నిరుపేదలకు పక్కాగృహాలు మంజూరు చేయాలని పలువురు పేదలు అధికారులకు తెలియచేశారు. ఎన్‌టీఆర్ గృహకల్పన క్రింద ఇళ్ళు మంజూరయ్యాయని వాటిజాబితాను త్వరలోనే ఎంపిక చేసి న్యాయం చేస్తామని మారుతిచౌదరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీచైర్మర్ వైపీ.రమేష్, వైస్.చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు తిమ్మరాజులు, అనుసూయమ్మ , ప్రియాంక, జీపీనారాయణ, చంద్ర, కొల్లాపురప్ప, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



గోళ్ళగ్రామ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే, అధికారులు



పట్టణంలో జరిగిన జన్మభూమిలో చంద్రన్నకానుకలు అందజేస్తున్న మారుతిచౌదరి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కీరామలక్ష్మి గోవిందప్ప

విడపనకల్లులో 'జన్మభూమి – మాఊరు'

ఉరవకొండ, జనవరి 2 మనం న్యూస్: విడపనకల్లు మండల పరిధిలోని పెద్దకొట్టాలపల్లిలో మంగళవారం 5వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. రైతులకు రుణమాఫీకి సంబంధించి బాండ్లురాని వారికి వచ్చేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. గ్రామస్థాయిలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తామన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. సాగునీరు ఈ నెలాఖరు వరకు వస్తాయన్నారు. డ్వాక్రా మహిళలు వడ్డీ కట్టలేని సంఘాలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్లు, పింఛన్, సంక్రాంతి కానుకలు అందిస్తామన్నారు. నియోజకవర్గం పరిధిలో రాష్ట్ర రహదారులు ఆర్‌అండ్‌బి రోడ్డు పనులు చేస్తున్నామన్నారు. గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కాలువకు మరమత్తులు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌నాయుడు, చిన్న మారయ్య, అమరేంద్ర, రవి, హనుమంతు, సింగిల్‌విండో అధ్యక్షులు భీమలింగప్ప, మైనార్టీ నాయకులు ఖలందర్, రహంతుల్లా, కాపు నాయకులు సన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న చీఫ్ విప్ పయ్యావుల కేశవ్

మూడున్నరేళ్లలో అనంతమైన అభివృద్ధి చేశాం

జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే చౌదరి, మేయర్ స్వరూప



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం న్యూటౌన్, జనవరి 2 మనం న్యూస్: గడిచిన మూడు న్నరేళ్ల కాలంలో నగరాన్ని అన్నివిధాలా 'అనంత'మైన అభివృద్ధి చేశామని స్థానిక ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, నగర మేయర్ మదమంచి స్వరూపలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 1, 12, 25, 33, 45వ డివిజన్లలో 5వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని లాఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, మేయర్‌తోపాటు డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, నగర కమిషనర్ సత్యనారాయణ మూర్తి, నోడల్ అధికారి దుశ్యంత్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఆదినారాయణ, వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి హాజరయ్యారు. జన్మభూమిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞను ఎమ్మెల్యే చేయించారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను వారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రతి డివిజన్‌లలో పాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఆయా ప్రాంతాల అభివృద్ధికి ఎన్ని కోట్ల రూపాయలు వెచ్చించామన్న విషయాన్ని వివరించారు. నగరంలో గత మూడున్నర సంవత్సరాలలో సాధించిన ప్రగతిని, గత జన్మభూమిలో ప్రజా సమస్యలపై చేపట్టిన చర్యల నివేదికలను నోడల్ అధికారులచే చదివి వినిపించారు. అక్కడే ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలామృతాన్ని చిన్న పిల్లలకు అందజేశారు. విద్యార్థులు, కళాకారులు, మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో జన్మభూమి టీం లీడర్లు డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, సెక్రటరీ జ్యోతిలక్ష్మీ, నవనీతకృష్ణ, ఇషాక్, కృష్ణమూర్తి, మెప్మా పీడీ సావిత్రి, హౌసింగ్ డీఈ లక్ష్మీనారాయణమ్మ, ఐసీడీఎస్ సీడీపీవో కృష్ణకుమారి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మొద్దీన్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, టౌన్‌బ్యాంక్ అధ్యక్షులు జేఎల్ మురళి, కార్పొరేటర్లు లాలూసాబ్, గంగన లక్ష్మీరెడ్డి, రంగాచారి, ఆదినారాయణ, నటేష్ చౌదరి, హేమలత, సరిపూటి రమణ, విజయశ్రీ, సరళ, లోక్‌నాథ్, బంగి సుదర్శన్, కోఆప్షన్ సభ్యులు శివబాల, చంద్రశేఖరయ్య, కృష్ణకుమార్, మున్వర్, టీడీపీ నాయకులు రాయల్ కొండయ్య, న్యాయవాది ఆదెన్న, టీడీపీ బీసీ సెల్ నగర అధ్యక్షులు మధుసూధన్‌గౌడ్, మార్కెట్ ఖాజా, మహిళా నాయకురాలు పార్వతి, సులోచన, సుజాత, స్వప్న, జెన్నే కృష్ణవేణి, స్వామిదాస్, గోపాల్, రవి తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మి



చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న ఛైర్‌పర్సన్, కమిషనర్

తాడిపత్రి, జనవరి 2, మనం ప్రతినిధి: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం 5వ వార్డులోని రజకవీధిలో ఏర్పాటు చేసిన జన్మభూమి– మా ఊరు కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి తో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవే శపెడుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకే యంత్రాంగాన్ని తీసుకొ చ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి– మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పింఛన్లు, పక్కా గృహాలతో పాటు స్థానిక సమస్యలను కూడా పరిష్కరించనున్నట్లు తెలిపారు. తరువాత అర్హులకు మంజూరు అయిన పింఛన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఛైర్మన్ జిలాన్‌బాష, మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ, కౌన్సిలర్ డీవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 1వ వార్డులోని మున్సిపల్ పాఠశాలతో పాటు టైలర్స్‌కాలనీలోని ప్రకాశం మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద జన్మభూమి–మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్, రెవిన్యూ, పోలీస్ తదితరశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
   1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగంలోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
   1) 120 2) 210
   3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
   1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
   2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
   3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
   1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
   2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
   3) ప్రధానమంత్రి
   4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
   1) సభ్యుల్లో 1/4 వంతు
   2) సభ్యుల్లో 1/2
   3) మొత్తం సభ్యులు
   4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
   1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
   3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
   1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
   3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
   1) రూ.75 లక్షల వరకు
   2) రూ.1 కోటి వరకు
   3) రూ.3 వరకు
   4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
   1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
   3) ఐపీసీ కోడ్ 4) హెచ్‌ఎస్ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
    1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
    3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
    1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
    2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
    3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
    4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
    1) రిటర్న్ దాఖలు చేయడం
    2) ఇన్‌వాయిస్ రూపొందించడం
    3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
    4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
    1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
    2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
    3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
    4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
    1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
    1) 1 శాతం 2) 2 శాతం
    3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
    1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
    3) ఎలక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
    1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
    3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
    1) 2014 - 15 2) 2015-16
    3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
    1) 12 శాతం 2) 13 శాతం
    3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) ఫరీదీబాద్ 2) న్యూఢిల్లీ
    3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
    1) ధరల నియంత్రణ
    2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
    3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
    1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
    2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
    3) జీఎస్టీ కౌన్సిల్
    4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
    1) 10404 2) 14404
    3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
    1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
    3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
    1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
    3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
    1) 126 2) 266
    3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
    1) సెజ్ వ్యవహారాలు
    2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
    3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్ఎస్ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
    1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
    2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
    3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
    4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
    1) 10 శాతం 2) 90 శాతం
    3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
    1) 20 శాతం 2) 30 శాతం
    3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
    1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
    3) ప్రాధాన్యతా డీలర్
    4) హెచ్‌ఎస్ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
    1) బీఎన్ 2) యూఐఎన్
    3) యూడీఐ 4) టీపీపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?
    1) 3 శాతం 2) 17 శాతం
    3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
    1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
    2) వినియోగదారుల సంక్షేమ నిధి
    3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2; 5) 2; 6) 1; 7) 2; 8) 1; 9) 4; 10) 4; 11) 1; 12) 3; 13) 2; 14) 3; 15) 3; 16) 4; 17) 1; 18) 2; 19) 3; 20) 1; 21) 4; 22) 1; 23) 2; 24) 3; 25) 1; 26) 3; 27) 3; 28) 1; 29) 2; 30) 4; 31) 2; 32) 2; 33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
   1) 2001-10 2) 2011-20
   3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
   1) ఏప్రిల్ 22 2) మే 22
   3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
   1) యునెస్కో 2) యూఎన్‌ఈపీ
   3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
   1) పశ్చిమ కనుమలు
   2) ఈశాన్య హిమాలయాలు
   3) తూర్పు కనుమలు
   4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
   1) మెక్సికో 2) నైరోబీ
   3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
   1) శ్రీలంక 2) వెనెజువెలా
   3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
   1) 46 2) 48
   3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
   1) 1993 2) 1994
   3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
   1) చెన్నై 2) బెంగళూరు
   3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ **(UNEP)** ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) జెనీవా 2) న్యూఢిల్లీ
    3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
    1) గిర్ అడవులు
    2) వేనాడ్ అభయారణ్యం
    3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
    1) ఎకోటైప్ 2) ఎకోటోన్
    3) సిన్‌టైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ **(Eco system)** అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
    1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
    3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
    1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
    3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
    1) జనాభా 2) జీవ మండలం
    3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
    1) ఆకురాల్చే అడవి
    2) వర్షాధార అడవి
    3) గడ్డి నేల
    4) టండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2 ; 2) 2; 3) 2; 4) 1; 5) 4; 6) 1; 7) 3; 8) 1; 9) 1; 10) 4; 11) 1; 12) 2; 13) 1; 14) 1; 15) 3; 16) 4; 17) 1.

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia

10. Liliane Bettencourt, the world's



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ అవేర్‌నెస్

wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice
Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice
The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

కాంపిటీటివ్ ఎగ్జామ్స్
ఇంగ్లీష్

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.
1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds
I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(TSPSC Gurukulam - 2017)
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(TSPSC Gurukulam - 2017)
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

సమస్యలు పరిష్కరించలేని

జన్మభూమి ఎందుకు ?

ఆర్ఆర్ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంటా సరస్వతి

అనంతపురం సిటీ, జనవరి 2 మనం న్యూస్: పింఛన్లు రాక.. రేషన్‌కార్డులు అందక.. నివాస స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నా.. ఇలా అనేక సమస్యలతో అధికారులు, ప్రజాప్రతినిధుల వద్దకెళ్లి అర్జీలు సమర్పించిన వాటినే పరిష్కరించడం లేదని, ఇక జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో అందించిన అర్జీలను పరిష్కరిస్తారా ? సమస్యలు పరిష్కరించలేని జన్మభూమిలెందుకు ? అని రాయలసీమ రాష్ట్ర సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంటా సరస్వతి ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో గతంలో నిర్వహించిన జన్మభూమి – మాఊరు కార్యక్రమ అర్జీలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి ఆ తర్వాత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించాలన్నారు. నేటికీ పింఛన్ రాలేదని వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే నివాస స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ పేద ప్రజలు కాళ్లరిగేలా తిరుగుతూనే ఉన్నారన్నారు. రేషన్‌కార్డుల కోసం కార్యాలయాల వద్ద ప్రజలు క్యూ కడుతున్నారన్నారు. వాటన్నింటినీ పరిష్కారం చేయకుండానే ప్రజల వద్దకే పాలన అంటూ తూతూ మంత్రంగా కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం బుక్కరాయసముద్రంలో వృద్ధులు పింఛన్ కోసం అర్జీలు సమర్పించినా అధికారులు ఏమాత్రం స్పందించడం లేదన్నారు. ఇందుకు ఇదే ఉదాహరణ అన్నారు. ఏదిఏమైనా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించి పేదలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇన్‌పుట్ సబ్సిడీ

ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి





జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

బ్రహ్మసముద్రం, జనవరి 02, మనం న్యూస్: మండల పరిధిలోని తీటకల్లు గ్రామంలోని మంగళవారం ఐదో విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ.. అర్హులైన వారందరికి ఇన్‌పుట్ సబ్సిడీ వస్తుందని అధైర్యపడాల్సిన అవసరం లేదని రైతులకు సూచించారు. అదే విధంగా వ్యవసాయ అధికారులను ఆదేశిస్తూ త్వరలో అందరికి ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ పథకంలో మరుగుదొడ్లు నిర్మించుకున్నామని వాటికి సంబంధించిన బిల్లులు రాలేదని అడగగా ఎంపీడీఓను ఆదేశిస్తూ..గ్రామంలో పూర్తిగా నిర్మాణం అయిన మరుగుదొడ్లను పర్యవేక్షించి అందరికి బిల్లులు అందేలా చూడాలని సూచించారు. తదనంతరం సంక్రాంతి కానుకలను అందజేశారు. రాయలప్పదొడ్డి గ్రామంలో ఎమ్మెల్యే తనయుడు మారుతి చౌదరి జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి హాజరై తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న ప్రజా ప్రయోజనాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం మారుతి చౌదరి, ఎంపీటీసీ చేతుల మీదుగా చంద్రన్న కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశను, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ గంగమ్మ, ఎంపీపీ మంజుళ, మాజీ కన్వీనర్ మంజునాథ్, అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.


గ్రామాభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరి

ఏడీఎఫ్ సర్వేకి వాలంటీర్ బృందాల కేటాయింపు

విద్యార్థుల వారంరోజుల ప్రాజెక్ట్ బాధ్యత అధ్యాపకులదే

డ్రిగీ కళాశాల ప్రిన్సిపల్

మడకశిర, జనవరి 02, మనం ప్రతినిధి: స్థానిక ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ చరిత్ర, అర్థశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఓడీఎఫ్ సర్వేపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుబ్బయ్య మాట్లాడుతూ.. ఓడీఎఫ్ గ్రామ సర్వే నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన విధులను, కేటాయించిన గ్రామాల్లో బృందాలుగా విభజించి ఓడీఎఫ్ పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జన్మభూమి – మా ఊరు కార్యక్రమాల్లో సైతం విద్యార్థులకు కేటాయించిన ప్రాజెక్ట్‌ని ఎప్పటికప్పుడు పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతున్నామన్నారు.
బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలను తయారు చేయడానికి ప్రథమ సంవత్సరంలో డిగ్రీ విద్యార్థులు నిర్వహించబోతున్న గ్రామ సర్వే, వివిధ అవగాహన కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి అధ్యాపకులు తమ వంతు సహకారాన్నందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మురళి, ప్రతాప్ జగన్నాథ్, ఎన్ఎస్ పీఓ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ గంగాధర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుబ్బయ్య

సీనియర్ జర్నలిస్టు

క్రిష్ణంరాజు మృతి



ఓబుళదేవరచెరువు జనవరి 02 (మనం న్యూస్): మండలంలో సీనియర్ జర్నలిస్ట్‌గా అధికారులకు, ప్రజలకు, నాయకులకు మంచి వ్యక్తిగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్ క్రిష్ణంరాజు మంగళవారం తన స్వగృహంలో గుండె పోటుతో మరణించారు. ఇతను వివిధ దిన పత్రికలలో మరియు టీవీ చానల్‌లో పనిచేస్తు ప్రజలకు, అధికారులకు సమస్యలు వెలికితీయడంలో ముందుగా ఉండేవారు. ఇతనికి భార్య, ముగురు కూతుర్లు ఉన్నారు. ఇతన మృతికి ఓ.డి.సి. మండల పాత్రికేయు లందరు వెళ్లి సంతాపం తెలపుతూ సానుభూతి ప్రకటించారు. ఇతని భార్య సీతమ్మకు ప్రభుత్వ చీఫ్‌విప్ డా॥ పల్లె రఘునాథరెడ్డి ఫోను ద్వారా పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సంతాపం తెలిపారు. కృష్ణంరాజు కుటుంబానికి ప్రభుత్వం నుంచి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని మీ కుటుంబానికి ఎల్లవేలలా ఆదుకునేందుకు ముందు ఉంటానని ఫోన్ ద్వారా పరామర్శించారు. కృష్ణంరాజు మృతదేహాన్ని పరామరిశించిన వారిలో జడ్.పి.టి.సి. ఓబుళరెడ్డి, ఎం.పి.పి. ఇస్మాయిల్, రాష్ట్రమైనారిటీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ అల్లాబకష్, వై.యస్.ఆర్.సి.పి. మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ నిజాం, తదితరులు పరామర్శించారు.

'జన్మభూమి – మా ఊరు'తో

ప్రజల వద్దకు పాలన

ఆత్మకూరు, జనవరి 2 మనం న్యూస్:
తమ సమస్యలు విన్నవించడానికి కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగకుండా వారి వద్దకే వెళ్లి పరిష్కారం మార్గం చూపేలా జన్మభూమి – మాఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 5వ విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమం మంగళవారం మండల పరిధిలోని పి.సిద్ధరాంపురం, పి.యాలేరు గ్రామాల్లో ప్రారంభించారు. తొలుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రసంగం వినిపించారు. అనంతరం జన్మభూమి – మాఊరు ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం మూడున్నరేళ్ల పాటు సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ శ్రీనాథ్‌చారి, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో ఆదినారాయణ, జెడ్పీటీసీ కుళ్లాయప్ప, ఎంపీపీ మారెక్క, సర్పంచులు లక్ష్మీ, సావిత్రమ్మ, ఎంపీటీసీ సంజన్న, టీడీపీ మండల కన్వీనర్ పలమాసి సూరి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రెండు పంచాయతీల్లో జన్మభూమి



యాడికి, జనవరి 2, మనం న్యూస్ : మండల పరిధిలోని వెంగన్న పల్లి, వేములపాడు పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి–మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ బ్రహ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో సమస్యలుంటే విన్నవించాలని అధికారులు సూచించారు. ఎక్కువ శాతం రైతు రుణమాఫీ, పింఛన్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా వృద్ధాప్య పింఛన్ల గురించి పట్టించుకోవడం లేదని ప్రజలు అధికారులకు తెలిపారు. ఎప్పుడో ఒకసారి వచ్చి ఇలా సమావేశాలు నిర్వహించి వెళ్తారని, అప్పుడు మాత్రమే సమస్యలు చెప్పండి అంటారని లేకపోతే గ్రామాల ముఖం కూడా చూడరన్నారు. ఎంపీపీ రంగయ్య మాట్లాడుతూ ఇకపై అలాంటివి జరగవని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని, సమస్యలను యుద్ధప్రాతిపాదికన తీరుస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఎంఈఓ కాశెప్ప, వైద్యాధికారి ప్రవీణ్, నాగేంద్ర, ఎస్ఐ కత్తి శ్రీనివాసులు, ఏపీఎం హేమలత తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు పంపిణీ

ఆత్మకూరు, జనవరి 2 మనం న్యూస్: మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో హరిజన ఎర్రిస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి తక్షణ సహాయం కింద దహన సంస్కారాలకు గాను మంగళవారం చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.5వేలు చెక్కును టీడీపీ నాయకులు, అధికారులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీపీ మారెక్క, జెడ్పీటీసీ కుళ్లాయప్ప, టీడీపీ మండల కన్వీనర్ పలమాసి సూర్యనారాయణ, రాజారమేష్, బీమా మిత్ర సభ్యురాలు మయూరి పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి ఆశయం



కార్యక్రమంలో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

కదిరి జనవరి 02 (మనం ప్రతినిధి): రాష్ట్రన్ని అన్నివిధాల అభివృద్ధి చేయ్యాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అని కదిరి టి.డి.పి. ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. తలుపుల మండలం, ఉడమలకుర్తిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలందరికి ఇల్లు, ఫించన్, తదితర సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. రాష్ట్ర ప్రజలలో చిరస్థాయిగా గుర్తుండి పోయేల ప్రభుత్వ పథకాలను అమలు చేయాలన్న సంకల్పంతో అవినీతి లేని పాలననే అందించేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. బయోమెట్రిక్ ద్వారా అధికారులందరు సమయపాలన పాటించేల ప్రభుత్వం చేసిన కృషిని అన్ని వర్గాలు హర్షిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు, ఎం.పి.డి.ఓ., తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు రథయాత్రలో ట్రాక్టర్ల పంపిణీ



ట్రాక్టర్లు పంపిణీ చేస్తున్న ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ శివకుమార్

కదిరి జనవరి 02 (మనం ప్రతినిధి): రైతు రతయాత్రలో భాగంగా మూడు ట్రాక్టర్లను సబ్సిడీ పథకంలో భాగంగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ శివకుమార్ మంగళవారం పంపిణీ చేసారు. ఈ ఏడాదికి గాను రైతులకు 50 సబ్సిడీ ట్రాక్టర్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటికే 30 ట్రాక్టర్లు పంపిణీ చేసామన్నారు. రైతులను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నదే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎడిబి) లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ (రూరల్) రామమూర్తి, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పక్కీరయ్య, ఫీల్డ్ ఆఫీసర్లు హనుమంతునాయక్, దామోదర్, బ్యాంక్ ఇంజనీర్ కొమ్ము విజయ్ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెటూరులో వికసించిన విద్యాకుసుమం

నిరుపేద కుటుంబం నుంచి అడ్వకేట్‌గా నగేష్



కంబదూరు, జనవరి 02, మనం న్యూస్: మండలంలోని జల్లిపల్లి గ్రామంలో రోజు వారి వేతనానికి వ్యవసాయ కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న ఆదినారాయణ, వన్నూరమ్మ దంపతుల కుమారుడు నగేష్ నేడు అడ్వకేట్ అయ్యాడు. నిరంతరం పేదరికం వెంటాడుతున్నా పట్టు వదలకుండా కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదవి, కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మంచి మార్కులతో పూర్తీ చేసుకొని ఆ తరువాత సెట్ ఎంట్రెన్స్ పరీక్షలో మంచి ప్రతిభ కనపరిచిన 2012లో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో సీటు సంపాదించాడు. అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ 2017లో బీఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేసి లా పట్టా అందుకున్నాడు. హైకోర్టులో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేశాడు. నేడు అనంతపురం జిల్లా కోర్టులో అడ్వకేట్‌గా ప్రాక్టీసు చేస్తున్నాడు.

తెలుగుదేశం క్రమశిక్షణ గల పార్టీ

ఎన్నికలలోపు మడకశిర తాలుక చెరువులకు నీరిందిస్తాం

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ప్రజల జీవన స్థితిగతులలో మార్పుకోరడమే టీడీపీ లక్ష్యం

ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న

మడకశిర, జనవరి 02, మనం ప్రతినిధి: మడకశిర తాలుకలోని చెరువులకు సాగునీరు, తాగునీరందించి 2019 ఎన్నికలకు వెళ్ళుతామని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్య ఈరన్నలు తెలిపారు. మంగళవారం ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చందకచర్ల గ్రామ పంచాయితీ కేంద్రంలో ప్రారంభించారు. తొలుత గ్రామంలోని శ్రీ ఆంజినేయస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి, అర్జీల రూపంలో అధికారులకు అందజేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ప్రజల అభ్యున్నతి కొరకు టీడీపీ ప్రభుత్వం వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా చంద్రన్న భీమా, సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా తాలుక ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ పథకం వినని వారికి ఈ రోజు సీఎంఆర్ఎఫ్ పథకం అంటే ఏంటో అని అర్థం కలిసివచ్చిందన్నారు. 2019 ఎన్నికలలోపు మడకశిర తాలుకకు సాగు, త్రాగు నీరందించి, గ్రామాలను అభివృద్ధి చేసి భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, ఇండ్లు, పించన్, తదితర పథకాలను అందజేసిన ఘనత టీడీపీకే దక్కుతుందనానరు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ బొజ్జప్ప, సీడీపీఓ ఇందిరాదేవి, ఎంఈఓ నరసింహరాజు, టీడీపీ యూత్ నాయకులు నాగరాజు, నరసేగౌడ్, సర్పంచ్ రాధమ్మ ఆంజినేయులు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

నంబులపూలకుంట, జనవరి 02 (మనం న్యూస్): వెలిచెలమల జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పంచాయితి పరిధిలో అర్హులైన ప్రజలకు సమస్యలను పరిష్కరించుకునేదానికి అధికారులకు అర్జీ రూపంలో ఏమైన ఉన్నచో తెలియజేయాలని వారు తెలిపారు. అలాగే కొత్త రేషను కార్డులు కావల్సిన వారు. మండలాలలో అర్జీ చేసుకొనవచ్చును. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాష మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను మన రాష్ట్ర ముఖ్యమంత్రికే సాధ్యం అని తెలిపారు. సంక్షేమ పథకాలు, రైతులకు ఋణమాఫీలు చంద్రబాబునాయుడికే సాధ్యం అని తెలిపారు. త్రాగునీరు, సి.సి. రోడ్లు పదహారు వేల ఐదు వందల కోట్ల పెట్టుబడితో నిర్మించారన్నారు. చంద్రన్న భీమా, యాక్సిడెంట్‌లో చనిపోయిన వారి కుటుంబానికి రూ. 5 లక్షలు భీమా కూడా వర్ధింపజేసారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు జడ్.పి.టి.సి.లు ఎం.డి.ఓ. వెంకటరామిరెడ్డి, డిప్యూటీ తహశీల్దారు కృష్ణ ప్రసాద్, పోలీసు సిబ్బంది, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చాంద్‌బాష

‘జన్మభూమి - మా ఊరు’

పోస్టర్లు విడుదల

అనంతపురం, జనవరి 2 మనం ప్రతినిధి: జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వీరపాండియన్ ఆవిష్కరించారు. 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా జిల్లాకు 5 వేల పోస్టర్లు, 10 వేల సీఎం సందేశ కరపత్రాలు వచ్చాయి. వీటిని 63 మండలాలకు, 12 మునిసిపాలిటీలకు పంపిణీ చేశామన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు జిల్లాకు వచ్చిన పబ్లిసిటీ మెటీరియల్ గురించి వివరించి కలెక్టర్‌చే పోస్టర్లను ఆవిష్కరించారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్

సమస్యల పరిష్కారం కోసమే

గ్రామసభ

ఆత్మకూరు, జనవరి 2 మనం న్యూస్: మండల కేంద్రం ఆత్మకూరులోని జిల్లాపరిషత్ హైస్కూలులో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో ముఖ్యంగా వృద్ధాప్య, వితంతు పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధి హామీ, వ్యవసాయానికి సంబంధించి రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతి, పంచాయతీ కార్యదర్శి అశోక్‌బాబు, హైస్కూల్ హెచ్‌ఎం రా4ఘువ, బిల్లు కలెక్టర్ సుబహాన్, ఫీల్డు అసిస్టెంట్ వెంకటేశులు, ఎంపీఈవో లత, గ్రామైక్య సంఘం లీడర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

డాక్టర్ రాజశేఖర్

శెట్టూరు, జనవరి 02, మనం న్యూస్: మండలంలోని ఐదుకల్లు గ్రామంలో మంగళవారం ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా డాక్టర్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వైద్య చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రజలు వ్యాధుల బారిన పడుకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లోనే వైద్య చికిత్స చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం శైలజ పాల్గొని వైద్య సేవలు నిర్వహించారు.

సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులకు ఫిర్యాదు

జన్మభూమి కమిటీలో కౌన్సిలర్ నిర్వాకం



రాయదుర్గం, జనవరి 02, మనం ప్రతినిధి: పట్టణంలోని 30వ వార్డులో మంగళవారం ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌ను ఓ వ్యక్తి అవినీతిపై ప్రశ్నిస్తే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రాము, సువర్ణ అనే దంపతులను అదుపులోకి తీసుకున్నారు.

పర్సనల్ ఆఫీసర్ సేవలు అమోఘం



అనంతపురం, జనవరి 2 మనం న్యూస్: 2017 సంవత్సరంలో పర్సనల్ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది, రీజనల్‌లో బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఎంతో మంది కార్మికులకు పదోన్నతులు, బదిలీలు, స్పెషల్ గ్రేడ్లు, బ్రెడ్ విన్నర్ కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడం, డిపోలకు రికార్డు ట్రెసర్ల పోస్టులను ఇవ్వడం, రెగ్యులర్ చేయడం, గ్రీవియన్స్ మీటింగ్‌లు పెట్టడం, నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉండి సేవ చేయడం వల్ల చంద్రాయుడు అందరి మన్ననలను పొందారని పర్సనల్ ఆఫీసు సూపర్‌వైజర్ మోక హరిమోహన్ తెలిపారు. మంగళవారం రీజియన్ నుంచి కర్నూలు రీజియన్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.

తెదేపాతోనే అభివృద్ధి

జడ్పీటీసీ జయలక్ష్మీ

పామిడి, జనవరి 2 మనం న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్రంలోని అన్ని గ్రామాల అభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ జయలక్ష్మీ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని జి.కొట్టాల గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి గుంతకల్లు ఎమ్మెల్యే జితేందర్ గౌడ్, జెడ్పీ చైర్మన్ పూల నాగరాజుల సహకారంతో రూ.20 లక్షల జెడ్పీ నిధులు విడుదల చేశారన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. అలాగే కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంఈవో జయానాయక్, రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో అర్జీల వెల్లువ

రాయదుర్గం రూరల్, జనవరి 02, మనం న్యూస్: మండలంలోని కొంతానపల్లి గ్రామంలో మంగళవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని తహశీల్దార్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. పింఛన్లు, రేషన్ కార్డులకు సంబంధించి 12 అర్జీలు అందజేశారు. హౌసింగ్ 23, ల్యాండ్ 03, పొజిషన్ 01, ఏఈఈ ఎలక్ట్రికల్ 01, ఇతర అంశాలకు సంబంధించి 04, మొత్తం 45 అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. అర్హులైన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు అందలేదని అధికారుల వద్ద మొరపెట్టుకున్నారు.

మాటల గారడీతో మాయచేస్తున్న బాలయ్య

వైఎస్ఆర్ నియోజకవర్గ సమన్వయకర్త నవీన్ నిశ్చల్



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త నవీన్ నిశ్చల్

హిందూపురం, జనవరి 2 మనం న్యూస్: మనం ప్రతినిధి హిందూపురం నియోజకవర్గ ప్రజలను మరోమారు మోసం చేయడానికి కంకణం కట్టుకొన్నారని, హిందూపురం వైఎస్ఆర్ నియోజకవర్గ సమన్వయకర్త నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురంకు మంచి నీటి పథకం పేరుతో 194 కోట్లు ప్రజాధనం ఖర్చుపెట్టడం జరుగుతోందని అన్నారు. మాటల గారడీతో జనంను బుట్టలో తీసుకోవడానికి, సినిమా షూటింగ్ విరామ సమయంలో హిందూపురంకు చుట్టపుచూపుగా వచ్చి వెళ్తుంటారు. ఎన్నికల సమయంలో హిందూపురంలోనే కాపురం ఉటాం అంటూ బాజా మ్రోగించి తన అవసరం తీరిపోగానే మకాం మార్చేశాడు. హిందూపురంకు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తామని చెపుచున్న పెద్ద మనుషులు 650 కోట్లు ఖర్చుపెట్టి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 2009లో కళ్యాణదుర్గం, మడకశిర, హిందూపురంకు నీటిని తీసుకురావడం జరిగింది. శ్రీరామరెడ్డి నీటి పథకంలో చిన్న టెక్నికల్ బలంను కనుగొని పరిష్కరిస్తే పురంకు నీటిని సమకూర్చవచ్చన్నారు. రాబోవు ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని 194 కోట్లు నిధులు వృధాగా ఖర్చు పెట్టి అటు టీడీపీ పార్టీ నాయకులకు, అటు అధికారుల జేబులు నింపడానికే ఈ పథకం అన్నారు. గత 3 సంవత్సరాలుగా మార్కెట్ నిర్మిస్తామని చెప్పుకొంటూ ఈనాటికి కూడా టెండర్లు పిలవకుండా మార్కెట్ నిర్మిస్తామని అరచేతిలో స్వర్గం చూపిస్తు ప్రజలను మోసం చేస్తున్న బాలయ్య మితిమిత జ్ఞానంతో ఎవరో స్క్రిప్ట్ రాసి ఇస్తే గబగబ చదివి వినిపించడం ఆయన వంతు అయింది. గతంలో భూమి పూజలు చేసిన వాటికి దిక్కులేదు. కొత్తగా మంచి నీటిని పథకం, ఇండోర్ స్టేడియం అవుట్ డోర్ స్టేడియం, హిందూపురంను జిల్లా చేస్తాం అనడం, హిందూపురం జిల్లా ఆసుపత్రిని 100 పడుగల నుండి 400 పడకలకు పెంచుతామని అన్నారు. ఎక్కడ హామీని అమలు చేసిన దాఖలాలు లేవు. అటోనగర్ 18 పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకొన్నావు. భూమి కోర్టులో ఉన్నప్పటికీ ఆర్భాటంగా పట్టాలు పంపిణీ చేయడం ఏమిటి నందమూరి ఎన్.టి.ఆర్ కుమారుడిలా పని చెయ్యి ఎన్.టి.ఆర్ పేరు చెడకొట్టే విధంగా వ్యవహరించడం మానుకోవాలి. రైతు రథం పేరుతో దేశం నాయకులు, కార్యకర్తలకు ట్రాక్టర్లు పంచి పెట్టారు. హిందూపురంలో పందులు వీర విహారం చేస్తున్నాయి. ట్రాఫిక్ సమస్య జఠిలంగా ఉంది. రహమత్‌పురంలో, బైపాల్ రోడ్డు ఒక పక్క వేసి వదిలివేశారు. ప్రజలను మోసం చేయడం మాని నిజమైన అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌గౌడ్, కౌన్సిలర్ శివ, ఫజులూర్ రహిమాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే 'జన్మభూమి - మాఊరు'

పామిడి, జనవరి 2 మనం న్యూస్: ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన వేదిక జన్మభూమి - మా ఊరు కార్యక్రమం అని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పామిడి పట్టణంలోని 7, 8, 11వ వార్డులలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్మన్ గౌస్ హజరై మాట్లాడారు. ప్రజా సమస్యలకు అప్పటికప్పుడే పరిష్కారం చూపడం శుభపరిణామన్నారు. దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి - మా ఊరు కార్యక్రమం చేపట్టి ప్రజల వద్దకు పాలన కొనసాగిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల వద్దకే పాలన నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. తెదేపా ప్రభుత్వం పేద ప్రజల పట్ల ప్రత్యేక దృష్టిసారించి అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల నివేశ స్థలాలు మంజూరు చేస్తోందన్నారు. అనంతరం స్థానిక ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ ఉప్పర రామాంజనేయులు, 8వ వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, పట్టణ టీడీపీ కన్వీనర్ బొమ్మా మోహన్, టీడీపీ నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. 11వ వార్డులో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి హాజరైన మునిసిపల్ కమిషనర్ కార్యక్రమ వివరాలను కొంత మంది పాత్రికేయులకు తెలియజేయలేదు. దీంతో పాత్రికేయులు 7, 8వ వార్డులలో జరుగుతున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమం మాత్రమే కవరేజ్ చేశారు. 11వ వార్డులో జరుగుతున్న కార్యక్రమాన్ని ఎందుకు తెలియజేయలేదని ఓ పాత్రికేయుడు అడుగగా.. ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం గమనార్హం.

వేగంగా పించన్ల పంపిణీ

యల్లనూరు, జనవరి 2, మనం న్యూస్: మండల కేంద్రంలో పించన్ల పంపిని కార్యక్రమము ప్రశాంతంగా జరుగుతోంది. రెండు రోజుల్లోనే 486పించన్లను పంపినీ చేశారు. గతంలో పించన్ల పంపి సమయంలో అధికారులు నిర్లక్షంగా వ్యవహరించడంతో పాటు, పంపినీ సమయంలో కూడ వృద్దులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసేవారు.ఉదయం వచ్చిన సాయంత్రం వరకు వారికి పించను అందేది కాదు, వృద్దులు ఆకలితో బాదపడేవారు. దీంతో గ్రామంలోని అధికారపార్టీ నాయకులు వృద్దుల బాదలపై ఎంపీడీఓ విష్ణుప్రసాద్‌కు పిర్యాదు చేయడంతోపాటు పించన్ పంపిని అధికారులను మార్చాలని విన్నవించడంతో స్వఛ్ఛభారత్ కో-ఆర్డినేటర్ గోపాల్‌ను నియమించారు, ఆయన రెండు రోజుల్లోనే మొత్తం 694పంచన్లకుగాను 486పంపినీ చేశారు. మిగిలిన వాటిని పంపినీ చేయాల్సి ఉంది. గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండ పించను పంపినీ జరుగుతుండటంతో వృద్దులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండల వ్యాప్తంగా 4646పంచన్లు ఉండగా ఇప్పటి వరకు 1766 పించన్లు మాత్రమే పంపినీ జరిగాయి, ఒక్క యల్లనూరులోనే 486ఉండటం విశేషం.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

రాయదుర్గం, జనవరి 05, మనం న్యూస్: కణేకల్లు మండలంలోని గెనిగెర గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గత కొద్ది నెలల నుంచి అనారోగ్య బారిన పడి ఆస్పత్రులలో చికిత్స చేయించుకున్న అనారోగ్యం కుదట పడలేద ని, మంగళవారం మృతి చెందినట్లు వారు తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడకండి.. ధైర్యంగా ఉండండి.. అండగా నేనుంటానని ఆయన హామీ ఇచ్చారు.

కొండూరు గ్రామంలో అంగన్‌వాడీ భవనాలు నిర్మించండి

లేపాక్షి మనం, జనవరి 2: కొండూరు గ్రామంలో గత 10 సంవత్సరాలుగా అంగన్‌వాడీ భవనాలు లేక బాడుగ 25 సెంటర్లు నడుపుకొంటూ కాలం వెళ్లదీస్తున్నామని గ్రామస్తులు గ్రామ సభలో అధికారులను నిలదీశారు. కొండూరు గ్రామం నివాసి పూల సన్న తాము స్వంత భవనం లేకపోవడంతో బాడుగ భవన పలుమార్లు తిరిగివేశారినామని వాపోయాడు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని స్వంత భవనాల నిర్మించాలని అధికారులకు మొరపెట్టుకొన్నారు. మరోపక్క ఎన్.ఈశ్వరప్ప 65 సంవత్సరాలు నిండినాయి. అయినప్పటికి పలుమార్లు అధికారులకు ఫించన్లుకు అప్లై చేసినప్పటికి పింఛను మంజూరు చేయలేదని ఆయన వాపోయాడు. కొండూరు ఎం.పి.టి.సి సావిత్రమ్మకు అధికారులు సమాచారం ఇవ్వలేదని గ్రామ సభకు హాజరుకాలేక పోయామని ఆమె మనం దినపత్రికకు వాపోయింది. కొండూరు గ్రామంలో ఎంపీడీఓ సులోచన అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా లేపాక్షి మండలం నాయనపల్లిలో తహశీల్దార్ ఆనంద్‌కుమార్ అధ్యక్షత సమావేశం నిర్వహించారు. నాయనపల్లిలో మండల ప్రత్యేక అధికారి రాజేంద్రప్రసాద్ ఈఓఆర్డీ శకుంతలమ్మ హౌసింగ్ ఏఈ అశ్వర్థనారాయణ, ఎంపీఈఓ విజయ్, ఇరిగేషన్ ఏఈ సౌమ్య, ఎ.ఓ సురేంద్రనాయక్, ఏఈఓ అమర్ పి.ఆర్ ఇంజనీయర్ హనుమేనాయక్, ఎంఈఓ నాగరాజు నాయక్, డాక్టర్ శ్రీదేవి, ఎంపిహెచ్ఈఓ గంజేంద్రరెడ్డి, ఎపి ఎస్ఐబి ఏఈ జ్యోష్ప, ఎ.పి.ఒ లక్ష్మిబాల్, లెటర్సరి డాక్టర్ హేమలత, అయూష్ అశ్విని కుమార్, హౌసింగ్ నికిత, నారాయణస్వామి, ఏపీఎం రఘునాథరెడ్డి, వార్డెన్ సుభాషిణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, సెరికల్చర్ బాలాజీనాయక్, సర్పంచ్ శివప్ప, సదాశివరెడ్డి, జడ్పీటీసీ ఆదినారాయణరెడ్డి, ఎంపీపీ అనూక్, కార్యదర్శి దుర్గయ్య లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని చైతన్యవంతం చేసేదే ప్రజానాట్య మండలి

అనంతపురం, జనవరి 2 మనం ప్రతినిధి : సమాజాన్ని, ప్రజలను జాగృతి చేసి వారిలో చైతన్యాన్ని నింపడంలో ముందు నుంచి ప్రజా నాట్యమండలి కృషి అభినందనీయమని సిటీనటులు ఎల్‌బి శ్రీరాం, మాదాల రవిలు పేర్కొన్నారు. బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతి ఉత్సవాల పేరుతో మంగళవారం ప్రారంభమయ్యాయి. లలిత కళాపరిషత్‌లో ఉదయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి అనంతపురం జిల్లాలోని ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మధ్యాహ్నం నగరంలో డప్పు కళాకారుల నృత్యాలు, చెక్కభజనలు, కోలాటాలతో ప్రదర్శనను నగరంలోని గీతా మందిరం నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా క్లాక్‌టవర్ నుంచి ఆర్ట్స్ కళాశాల మైదానం వరకు జరిగింది. అనంతరం జరిగిన బహిరంగ సభకు సినీనటులు ఎల్‌బి శ్రీరాం, మాదాల రవిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్‌బి శ్రీరాం మాట్లాడుతూ.. సమాజాన్ని చైతన్యం చేసే క్రమంలోనే కళలు పుట్టుకొచ్చాయని చెప్పారు. నేడు సినిమాల్లో చూపినట్లు ఒక్కరే హీరో కాకుండా ఈ కళల్లో అందరూ హీరోలేనని చెప్పారు. సమాజంలో జరుగుతున్న చెడును ఎత్తి చూపడంలో ఇవి ఎంతో కీలకంగా పని చేస్తాయన్నారు. ఇవి అంతరించిపోతున్నాయని ఆందోళన చెందక్కర్లేదని చెప్పారు. నేడు వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని


కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

ఉపయోగించుకుని సోషల్ మీడియా వంటి వాటి ద్వారా కళలకు విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా ఆదరణ పొందేందుకు అవకాశాలున్నాయని చెప్పారు. కళలకు చావు లేదని పేర్కొన్నారు. మాదాల రవి మాట్లాడుతూ.. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రాచీన కళలు దెబ్బతినే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా సామ్యవాద శక్తులన్నీ ఏకమై పోరాడాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. అంతకమునుపు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీ ప్రజా నాట్య మండలి (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి చంద్రానాయక్ పాల్గొని సౌహార్ధ సందేశాన్ని ఇచ్చారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజలు అనేక సమస్యల్లోనున్నారన్నారు. వారిని జాగృతి చేసి పోరాట మార్గంలో నడిపించేందుకు ప్రజాకళలు ఎంతగానో దోహదం చేస్తాయని వివరించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన సముదాయ్ ప్రధాన


పాటలు పాడుతున్న కళాకారులు

కార్యదర్శి దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. నేడు మతత్వ శక్తులు పెచ్చరిల్లుతున్న క్రమంలో దేశంలో అప్రకటిత ఎమెర్జన్సీ కొనసాగుతుందన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ మీద దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా అందరినీ ఏకం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

అకట్టుకున్న ప్రదర్శనలు

బళ్లారి రాఘవ సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా సాయంత్రం వేళల్లో ఆర్ట్స్ కళాశాల మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజానాట్య మండలి నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సైరా బళ్లారి అంటూ ఉభయ గోదావరి జిల్లాల కళాకారులు ప్రదర్శించిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఆ తరువాత విశాఖపట్నం వారు ప్రదర్శించిన వేమన నృత్య రూపకం ఆలోచింపజేసే విధంగా సాగింది.

ప్రజా సమస్యలు పరిష్కరించే వేదిక జన్మభూమి

పుట్టపర్తి, జనవరి 2 మనంన్యూస్ : ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగకుండా, ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాలకు వచ్చి ప్రజా సమస్యలను పరిష్కారం చేసే వేదిక జన్మభూమి - మా ఊరు కార్యక్రమం అని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం పుట్టపర్తి మండలం అనుకొండ పాళ్యం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో చీఫ్ విప్‌తోపాటు కలెక్టర్ వీరపాండి యన్, కదిరి రెవెన్యూ డివిజన్ జన్మభూమి ఇన్‌చార్జ్ భరత్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ.. జన్మభూమి కార్యక్రమంలో అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డుల తోపాటు గృహాల మంజూరు, చంద్రన్న బీమా క్లెయిమ్‌లు తదితర సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోంద న్నారు. అనంత జిల్లాకు పట్టిసీమ ద్వారా కృష్ణా జలాలను అందించిన ఘనత ముఖ్య మంత్రిని దక్కుతుంద న్నారు. నియోజక వర్గంలోని రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నా యన్నారు. ఎన్నడూ జరగనంతగా ఈ మూడేళ్లలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రజల సమస్యలు ఏవైనా తమ ప్రభుత్వం పరిష్కరించి, ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించే ందుకు ప్రభుత్వం జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. దశాబ్దాలుగా రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న అమకొండపాళ్యం ప్రజలకు రోడ్డు నిర్మించడాన్ని ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, అర్హులై న వారికి అందజేస్తామన్నారు. వ్యక్తిగత ఆరోగ్యాని కి మరుగుదొడ్లు అవసరమని, ఇంకా గ్రామంలో


మొక్క పంపిణీ చేస్తున్న చీఫ్ విప్, కలెక్టర్

29 నిర్మించాలని, ప్రజలు ప్రభుత్వం ఇచ్చే రూ.15 వేలతో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కలెక్టర్ ప్రోత్సహించారు. అంతకుముందు రూ.8 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును చీఫ్ విప్, కలెక్టర్ ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన సీమంతాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంబ ంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జన్మభూమికి వినతుల వెల్లువ



గార్లదిన్నె, జనవరి 2 మనంన్యూస్ : జన్మభూమి కార్యక్రమానికి వినతులు వెల్లువలా వస్తున్నాయి. ప్రతి సోమవారం మండల కేంద్రంలో నూ, జిల్లా కేంద్రంలోనూ గ్రీవెన్స్ నిర్వహిస్తున్న ప్పటికీ ప్రజల సమస్యలు మాత్రం పేరుకుపోతూనే ఉన్నాయి. ఇందుకు కారణం అధికారుల అలసత్వ మా ? ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమా ? అనే ప్రశ్నల కు జన్మభూమి సాక్షిగా వస్తున్న వినతులు అవుననే సమాధానాన్ని ఇస్తున్నాయి. మంగళవారం మండల పరిధిలోని ఇల్లూరు, కల్లూరు గ్రామాల నుంచి ప్రారంభమైన జన్మభూమి మా ఊరు కార్యక్రమం లో ప్రజల నుంచి వందల సంఖ్యలో అర్జీలు రావడమే ఇందుకు సజీవ సాక్ష్యం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరించడంతోపాటు గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిర్వహిస్తున్న జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ప్రజలు తమకు పింఛన్ కావాలంటూ.. ఇళ్ల స్థలాలు, పక్కాగృహాలతోపాటు రుణమాఫీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు, పావలా వడ్డీకి రుణాలతోపాటు మౌళిక సదుపాయాలు కావాలంటూ అధికారులకు అర్జీలు సమర్పించారు. అనేక దఫాలుగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు అర్జీలు ఇస్తున్నా.. తమ సమస్యలు మాత్రం అలాగే ఉండిపోతున్నాయంటూ పలువురు మహిళలు, రైతులు అధికారులతో వాదనకు దిగారు. కల్లూరు గ్రామానికి చెందిన వసుంధర అధికారులతో వాదిస్తూ.. తాను ఇప్పటి వరకు 9 ఏళ్లుగా ఎన్నో దఫాలుగా అర్జీ ఇచ్చినప్పటికీ రేషన్‌కార్డు మంజూరు కాలేదంటూ ప్రజాప్రతినిధులతోనూ, అధికారులతోనూ వాదించింది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఇల్లూరు రామాంజనేయులు, జెడ్పీటీసీ విశాలాక్షి, ఎంపీపీ నాగరాజు, తెలుగు యువత నాయకులు వడ్డే వన్నూరు, ఇల్లూరు సుంకన్న, కల్లూరు వడ్ల రాము, స్పెషలాఫీసర్ హీరేనాయక్, ఎంఈవో చంద్రానాయక్, ఎస్ఐ రాంప్రసాద్, వెలుగు ఏపీ నాగరాజు, సర్పంచులు సరస్వతి, వడ్ల సుంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరు ను బహిష్కరించిన గ్రామస్తులు


గుడిపల్లి జన్మభూమి లో మాట్లాడుతున్న ఎంసీడీవో

సోమందేపల్లి జనవరి-2 మనంన్యూస్ : మండ లంలో గుడిపల్లి,నాగియని చెరువు పంచాయతీల్లో ఐదవ విడుత్ల జన్మభూమి-మాఊరు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తహశీల్దార్ రామాంజినరెడ్డి ఆధ్వర్యంలో నాగియని చెరువులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు బిలానాయక్, అంజేనాయక్ ఆధ్వర్యంలో ప్రజలు బహిష్కరించారు. వెల్పుకొండలో జరుగుతున్న క్వారీ పనులను వెంటనే ఆపాలని గ్రామప్రజలు డిమాండ్ చేశారు. గతంలో పలు మార్లు ఆందోళన చేపట్టినప్పటికీ క్వారీ పనులు యథావిధిగా జరుతున్నాయన్నారు. పనులు ఆపేంతవరకూ ఏ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనమని వారు భీష్మించుకు కుర్చున్నారు. విషయంపై మండల జన్మభూమి కమిటీ సభ్యులు భానుకీర్తి, సిద్దలింగప్పలు జోక్యం చేసుకుని ఎమ్మెల్యేకు ఫోను ద్వార విషయం తెలిపారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే క్వారీ పనులను ఆపేస్తామని, కార్యక్రమంలో అందురు భాగస్వాములు కావాలన్నారు. దీంతోగ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలో 23 ఫించన్లు, 14రేషన్‌కార్డులు మంజూరు కావాల్సిఉందని తహశీల్దార్ తెలిపారు. త్వరలోనే వాటిని మంజూరు చేస్తామన్నారు. అదే విధంగా గుడిపల్లి పంచాయతీలో ఎంపిడిఓ నాగన్న ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గుడిపల్లి గ్రామంలో 60 మరుగుదోడ్ల నిర్మాణారి గుంతలు తవ్వతుండే పెద్ద పెద్ద గుండ్లు రావడంతో నిర్మాణం సాధ్యం కాలేదన్నారు. వీరందరికీ ప్రభుత్వ స్థలంలో ఓకే చోట మరుగుదోడ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరత్నం మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఫించన్లు చాలా వరకు మంజూరు కాలేదని, వాటిని త్వరగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఓ కృష్ణనాయక్, జెడ్పిటీసీ వెంకటరమణ, ఎంపిపి వరలక్ష్మివెంకటేసులు, వైస్ ఎంపిపి సువర్ణసంజీవరెడ్డి, సర్పంచ్ అశ్వర్థప్ప, ఎంపిటీసీ లు గంగాధరప్ప, క్రిష్టప్ప, ప్రభాకర్, అన్ని శాఖాల అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

జన్మభూమిని బహిష్కరించిన గ్రామస్తులు



కొత్తచెరువు ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్


అధికారులతో సమీక్షిస్తున్న చీఫ్ విప్ కాలువ


కొత్తచెరువు వద్ద తెప్పోత్సవంపై పరిశీలిస్తున్న పల్లె

కొత్తచెరువు(డిసెంబర్2)మనం న్యూస్: కొత్తచెరువు చెరువుకు హంద్రినీవా కాలువద్వారా నీరు చేరు చెరువు నిండి మరువపారేందుకు సిద్ధంగా వున్న తరుణంలక్ష ఈ నెల 11వ తేదీన సిఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా జలహబూరతి కార్యక్రమం తెప్పోత్సవం జరుపుకోవాలని చీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి విన్నపముమేరకు ఈ నెల 11న సిఎం కొత్తచెరువుకు వస్తున్న సందర్భంలో సిఎం బహిరంగసభ జరుగు ప్రాంతాన్ని, చెరువులో జలహారతి కార్యక్రమానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకొనేందుకు పరిసర ప్రాంతాలను స్థానిక కొత్తచెరువమ్మ గుడివద్ద సభావేదికను ఏర్పాటు చేసుకొని గ్రామదేవత అయినటువంటి కొత్తచెరువమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి జలహారతి కార్యక్రమంలో, కొత్తచెరువు మరువ వద్ద జరిపించేందుకు నేడు కలెక్టర్ వీరపాండియన్ , ప్రభుత్వ చీఫ్ విప్ పల్లెరఘునాథ్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వసంత్‌కుమార్, సిఐ అరుణ్‌కుమార్, ఎస్ఐ రాజేష్, టిడిపి కన్వీనర్ దామోదర్ నాయుడు లక్ష్మినారాయణ వేణు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అందరికీ ఇళ్లు

చీఫ్ విప్ పల్లెరఘునాథ్‌రెడ్డి

పుట్టపర్తి(డిసెంబర్2)మనం న్యూస్: నగర పంచాయతీలోని అర్హులైన పేదలందరికి ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరు చేస్తుందని చీఫ్ విప్ పల్లెరఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు 5వ విడుత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో బాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి మున్సిపాలిటీకి దాదాపు 3వేల గృహాలు మంజూరు చేశానని, అందరికి ఇళ్ల పథకం ద్వారా పేదలు, గృహాలు నిర్మించుకోవాలని కోరారు. అధికారుల, ప్రజాప్రతినిదులు జన్మభూమి గ్రామసభల లో పాల్గొని చేసిన అభివృద్ధిని చేయాల్సిన వాటిని ప్రజలకు వివరించాలన్నారు. పట్టణంలోని మొదటి వార్డులో జరిగిన అభివృద్ధిని అంకెల రూపంలో ఆయన వివరించారు. పుట్టపర్తి అంతటా సిమెంట్ రహదారి వేయిస్తానని, డ్రైనేజీ సమస్యను పరిష్కరించి మురికి నీరు చిత్రావతినదిలోకి వెళ్లకుండా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సాయి నగర్‌లో నాగులకట్టను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొంతమంది లబ్ధిదారులకు ఇంటి స్థలం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బెస్తచలపతి, పుడా ఛైర్మన్ సుధాకర్, కమీషనర్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ ఓబులేషు, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చింతాదామోదర్, టిడిపి పట్టన కన్వీనర్ రామాంజినేయులతోపాటు దేశం నాయకులు పె దరాసు సుబ్రమణ్యం, బివి ప్రసాద్, మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గ్రామాలపై దృష్టి కేంద్రీకరించండి

- ఎస్పీ అశోక్ కుమార్
- ఫ్యాక్షన్ గ్రామాల పోలీసు అధికారులతో ఎస్పీ, ఓఎస్డీల ప్రత్యేక సమావేశం


మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

అనంతపురం, జనవరి 2 మనం ప్రతినిధి: ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలలో తలెత్తే ఎలాంటి చిన్న సమస్యనైనా సకాలంలో గుర్తించి అలసత్వం లేకుండా పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రభుత్వ విభాగాల సహకారం తీసుకుని మొగ్గ దశలోనే తుంచేయాలన్నారు. మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న అన్ని ఫ్యాక్షన్ గ్రామాలపై ఆయా గ్రామ పోలీసు అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. గతంలో చోటు చేసుకున్న ఘటనల నుంచి తాజా పరిణామాల వరకు గ్రామాలలోని పరిస్థితులపై ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్ఐలు, ఆపై స్థాయి అధికారులకు సమాచారం చేరవేయాలన్నారు. తరచూ గ్రామాల సందర్శన, పల్లె నిద్రలు చేపట్టడంతోపాటు గ్రామాల్లో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. నిత్యం అప్రమత్తంగా ఉంటూ గ్రామాలపై నిఘా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.

డయల్ 100, వ్యాట్సాఫ్ 9989819191

కాల్స్‌తో బాధితులకు సత్వర ఊరట:

తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగింత.. నిస్సహాయుడిగా వీధిలో పడి ఉన్న వృద్ధుడిని వృద్ధాశ్రమానికి తరలింపు.. ఈవ్ టీజర్ల పట్టివేత.. మట్కా బీటర్లు, పేకాట రాయుళ్లపై చర్యలు.. ఇవన్నీ డయల్ 100, 9989819191 నెంబర్లకు వచ్చిన సమాచారం ఆధారంగానే జిల్లా పోలీసులు బాధితులకు ఊరట కల్పించారు. ఆపదలు, సమస్యల్లో చిక్కుకున్న బాధితుల వద్దకే పోలీసు సిబ్బంది వెళ్లి సత్వరమే పరిష్కారం చూపడం కోసం ఏర్పాటు చేసిన డయల్ 100 విభాగం, 9989819191 నెంబర్లకు గత నెలలో వచ్చిన కాల్స్, పోలీసుల స్పందనపై జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. డయల్ 100, వ్యాట్సాఫ్ 9989819191 నెంబర్లకు వచ్చిన కాల్స్‌తో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని, ఆ దిశగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.


హాజరైన పోలీసు అధికారులు

అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

మడకశిర, జనవరి 02, మనం ప్రతినిధి: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మడకశిర మండల చందకచర్ల, గౌడనహళ్ళి పంచాయితీలో ఐసిడిఎస్ సిబ్బంది సీమంతాలు కార్యక్రమం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీపీ, మాజీ ఎంపీపీ, సర్పంచు రాధమ్మ ఆంజినేయులు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. చందకచర్ల గ్రామ పంచాయితీ పరిధిలో గల 20 మంది గర్భవతులకు సర్పంచు రాధమ్మ ఆంజినేయులు చీరలు ఇచ్చినారు. సర్పంచు రాధమ్మ ఆంజినేయులను ఐసిడిఎస్ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సీమంతాల కార్యక్రమం జరగడానికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఐసిడిఎస్ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చంద్రకళ, శాంతమ్మ, భాగ్యమ్మ, అంకమ్మ, సౌమ్య, శశికళ , రాధ, సూపర్‌వైజర్స్ కమలమ్మ, జయసుధలు న్యూట్రిషన్, ప్రీస్కూల్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. సీమంతాల కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ పెంచలయ్య, ఎంపీడీఓ, ఎంఈఓ, వెలుగు ఏపీ, వెలుగు ఏంపీఎం, విద్యుత్ శాఖ ఏఈలు పాల్గొన్నారు.